# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 26-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:54 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## బోడుప్పల్ లో ఆక్రమణల కూల్చివేత

బోడుప్పల్ లో రోడ్డు ఆక్రమణలపై మున్సిపల్ కమిషనర్ శైలజ తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డును ఆక్రమించి కట్టిన గోడను బుల్డోజర్ తో కూల్చివేయించారు. అధికారుల వివరాల ప్రకారం.. బోడుప్పల్ ఆర్ఎన్ఎస్ కాలనీలో ఓ రోడ్డును ఆక్రమించి విజన్ పీజీ కళాశాల యాజమాన్యం భవనం నిర్మించింది.



## పహల్గామ్ దాడిని నిరసిస్తూ

# కొవ్వొత్తులతో ర్యాలీ

### కలిసికట్టుగా ఉగ్రవాదంపై పోరాడాలి

- పాక్‌కు బుద్ధి చెప్పాలన్న రేవంత్ రెడ్డి

- అభివృద్ధి పథంలో నడుస్తున్న దేశంపై దాడి చేశారని ఆగ్రహం...

- పీవోకేను భారత్‌లో కలపాలి.. ఈ విషయంలో మోదీకి మద్దతు తెలుపుతున్నాం
- జమ్మూకశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో నిరసన
- తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పీపుల్స్ ప్లాజా వద్ద శాంతి ర్యాలీ
- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ

మిగతా 12వ పేజిలో..

**హైదరాబాద్,ఏప్రిల్25,(నిజం చెపుతాం)**

జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ సమీపంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగా హైదరాబాద్‌లో శాంతి ర్యాలీ జరిగింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని పీపుల్స్ ప్లాజా వద్ద నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు రాష్ట్ర మంత్రులతో పాటు మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఈ ర్యాలీలో పాల్గొని ఉగ్రవాద చర్యలను ఖండించారు. ఈ శాంతి ప్రదర్శన పీపుల్స్ ప్లాజా నుంచి ప్రారంభమై ట్యాంక్‌బండ్‌పై ఉన్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొనసాగింది. పహల్గామ్ ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో బాధితులకు సంఘీభావం తెలపాలని, ఉగ్రవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం ఢిల్లీలో ఏఐసీసీ ముఖ్య నేతలు సమావేశమై చర్చించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో, డివిజన్ కేంద్రాల్లో శాంతియుత నిరసనలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఇచ్చిన పిలుపులో భాగంగానే తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ శాంతి ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.



## భారత్ కు అండగా

# నిలుస్తాం..

### అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసి గబ్బార్డ్

- పహల్గామ్‌లో 26 మందిని లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి
- భారత్‌కు అమెరికా డీఎన్ఐ తులసి గబ్బార్డ్ పూర్తి మద్దతు ప్రకటన
- దాడిని తీవ్రంగా ఖండించిన ప్రపంచ నేతలు, ఇస్లామిక్ దేశాలు

మిగతా 12వ పేజిలో..

**ఏప్రిల్25,(నిజం చెపుతాం)**

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఘోర ఉగ్రదాడిపై అమెరికా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పిస్తూ, అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ (డీఎన్ఐ) తులసి గబ్బార్డ్ భారత ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు.

## హైదరాబాద్‌లో

# ముమ్మర తనిఖీలు

- పహల్గామ్ దాడి తర్వాత పాక్ పౌరుల వీసాలు రద్దు చేసిన భారత్
- హైదరాబాద్‌లో ముమ్మర తనిఖీలు చేపట్టిన తెలంగాణ పోలీసులు
- పోలీసుల అదుపులో పాతబస్తీ యువతిని పెళ్లాడిన పాక్ జాతీయుడు మహమ్మద్ ఫయాజ్
- భార్యను కలిసేందుకు నేపాల్ మీదుగా నగరానికి వచ్చినట్లు గుర్తింపు
- విచారణ అనంతరం పాక్‌కు పంపిస్తామని పోలీసులు వెల్లడి

మిగతా 12వ పేజిలో..

**హైదరాబాద్,ఏప్రిల్25,(నిజం చెపుతాం)**



పహల్గామ్ ఉగ్రదాడి ఘటన అనంతరం పాకిస్తాన్ పౌరుల విషయంలో భారత ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్న విషయం విదితమే. పాక్ పౌరుల వీసాలను రద్దు చేయడంతో పాటు, దేశం విడిచి వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు తెలంగాణ పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో నిర్వహించిన సోదాల్లో పాకిస్థాన్‌కు చెందిన ఓ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## సొంతగడ్డపై సీఎస్కే కుదేల్...

- చెపాక్ స్టేడియంలో 5 వికెట్ల తేడాతో గెలుపొందిన హైదరాబాద్
- 155 పరుగుల లక్ష్యాన్ని 18.4 ఓవర్లలో ఛేదించిన సన్ రైజర్స్
- లక్ష్య ఛేదనలో ఇషాన్ కిషన్ (44), కమిందు మెండిస్ (32) రాణింపు
- తప్పక గెలవాల్సిన మ్యాచ్ లో 'విన్' రైజర్స్...

12



#### అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి

# ప్రధాని మోదీ..

### ప్రధాని మోదీని ఆహ్వానించిన చంద్రబాబు



- ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన
- ప్రధాని మోదీతో సమావేశం
- వివిధ అంశాలపై చర్చ

**న్యూఢిల్లీ,ఏప్రిల్25,(నిజం చెపుతాం)**

ఉగ్రవాదంపై పోరాటంలో కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ప్రభుత్వం అండగా నిలుస్తారని, ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పేలా కేంద్రం తీసుకునే ఎలాంటి నిర్ణయానికైనా కట్టుబడి ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోదీతో అన్నారు. మిగతా 12వ పేజిలో..

## ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ కన్నుమూత

- బెంగళూరులో తన నివాసంలో తుదిశ్వాస విడిచిన కస్తూరి రంగన్
- 1994 నుంచి 2003 వరకు ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు
- 2003 నుంచి 2009 వరకు రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలు

12





#### హామీల అమలులో ప్రభుత్వం

# విఫలమైంది

- మంత్రుల ఫోన్లను స్వయంగా సీఎం ట్యాప్ చేయిస్తున్నారు
- కాంగ్రెస్, బీజేపీ కలిసి కుట్ర రాజకీయాలు చేస్తున్నాయని విమర్శ
- రుణమాఫీ కాలేదని, నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్...

హైదరాబాద్,ఏప్రిల్25,(నిజం చెపుతాం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి తమ కేబినెట్‌లోని మంత్రుల ఫోన్లను ట్యాప్ చేయిస్తున్నారని అన్నారు. శుక్రవారం ఒక మీడియా సంస్థ ప్రతినిధితో మాట్లాడుతూ కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులంతా అప్రమత్తంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి తన పదవికి ఎక్కడ ముప్పు వాటిల్లుతుందోనన్న భయం పట్టుకుందని, అందుకే నిత్యం భయపడుతూ మంత్రుల ఫోన్లను ట్యాపింగ్ చేయిస్తున్నారని ఆరోపించారు.అంతేకాకుండా, బీఆర్ఎస్‌ను అప్రతిష్ఠపాలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తుంటే, బీజేపీ నేతలు ఆయనకు మద్దతు పలుకుతున్నారని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆయన మండిపడ్డారు.రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామంలో కూడా వంద శాతం రుణమాఫీ జరగలేదని అన్నారు. రుణమాఫీ చేసినట్లు నిరూపిస్తే తాను రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని మరోసారి సవాల్ విసిరారు. ఢిల్లీ అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకునే హడావిడిలో ముఖ్యమంత్రి ఉంటే, మంత్రులు రాష్ట్రాన్ని ఎలా దోచుకోవాలా అని ఆలోచిస్తున్నారని విమర్శించారు.కొందరు పెద్దల ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ గాలి మాటలేనని, వీటిని నమ్మి ప్రజలు మోసపోయారని అన్నారు.

# సోనియా, రాహుల్‌కు నోటీసుల జారీ వాయిదా...

**నోటీసులు ఇచ్చేందుకు కోర్టు నిరాకరణ..**

- లోపాలు సరిచేసి, మరిన్ని పత్రాలు ఇవ్వాలని ఈడీకి ఢిల్లీ కోర్టు ఆదేశం
- కేసు తదుపరి విచారణ మే 2కు వాయిదా

12



**న్యూఢిల్లీ,ఏప్రిల్25,(నిజం చెపుతాం)**

నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసుకు సంబంధించి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు తక్షణమే నోటీసులు జారీ చేయాలన్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విజ్ఞప్తికి ఢిల్లీ కోర్టులో తాత్కాలికంగా బ్రేక్ పడింది.

## ఔషాపూర్‌లోని వీబీఐటీ

# కాలేజీలో ఉద్రిక్తత..

- మహిళా హాస్టల్ వార్డెన్ రూప విద్యార్థినుల వీడియోలు తీశారని ఆరోపణలు
- ఆ వీడియోలను మరో వార్డెన్‌కు పంపారని విద్యార్థుల ఆగ్రహం
- వార్డెన్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్... ధర్నా

12



# ఆర్థిక సహాయం అందజేసిన ఏజేఆర్



వలిగొండ ఏప్రిల్ 25 (నిజం చెపుతాం) మండలంలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి యాదయ్య అకస్మాత్తుగా మృతి చెందడంతో మృతుని కుటుంబ సభ్యులకి ఏ జె ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆయన టీం సభ్యుల ద్వారా శుక్రవారం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర సమితి రజతోత్సవ (ఎల్కతుర్తి) సభను విజయవంతం చేయాలి

**- రాజినేని వెంకటేశ్వర రావు**



డిండి ఏప్రిల్ 25, నిజంచెపుతాం :ఈ నెల 27వ తేదీన (ఆదివారం) బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు అన్నారు. శుక్రవారము డిండి మండల కేంద్రములో ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఈ నెల 27న ఆదివారం నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆ పార్టీ నాయకులు వనరులను దోచుకుంటూ తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో సంక్షేమం అభివృద్ధి తెలంగాణ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు.రజతోత్సవ సభకు డిండి మండలం నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# డిండి ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్ష




డిండి ఏప్రిల్ 25, నిజంచెపుతాం : డిండి మండల ఆదర్శ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్వహించు ఆదర్శ పాఠశాలలో ప్రవేశాము కొరకు 2025-2026 సంవత్సరంకు గాను 6వ తరగతికి 100 సీట్లకు,7,8,9,10 తరగతులకు మిగిలిన సీట్లకు ఈ నెల 27 న, ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డి.నారాయణరెడ్డి ఒకే ప్రకటన లో పేర్కొన్నారు.హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.27న 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10గంటల నుండి 12 గంటల వరకు 7వ,8వ,9వ,10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి 4గంటలవరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.సందేహాలకు 9490696989 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.

# ఉగ్రవాద దాడి అత్యంత క్రూరమైన చర్య

**-ఉగ్రవాదులను వెంటనే అంతమొందించాలి**
**-ఎండి అఖిల్ పాషా**




వలిగొండ ఏప్రిల్ 25 (నిజం చెపుతాం)కాశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమైన చర్య అని వలిగొండ జామా మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి అఖిల్ పాషా పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముస్లింలు పహల్గాం ముష్కర దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నమాజ్ ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకొని దాడికి పూనుకోవడం క్రూరమైన చర్య అని, ఇలాంటి అమానవీయ సంఘటనలు పునరావృతం కాకుండా ఉగ్రమూకలను అంతమొందించాలని కోరారు. హింసాత్మక సంఘటనలకు ఇస్లాం పూర్తిగా విరుద్ధమని, ఖురాన్ కు ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమాం రహ్మత్ రజా, ఎండి యూసుఫ్, దాదా ఫక్రుద్దీన్, ఎండి జిలాని, ఎండి ఖుర్షీద్, ఎండి షరీఫ్, ఎండి జాని పాషా, ఎండి ఎస్దాని, మక్బుద్ ఖాన్, ఎండి షనూర్, సమీయుద్దీన్, యూత్ అధ్యక్షులు ఎండి ఫయాజ్, షరీఫ్, షఫీ, మహమూద్ ఆజం, ఆరిఫ్, జాహేద్, అబ్బు, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల బయోడేటా నమోదు సేకరణ ప్రారంభం




వలిగొండ ఏప్రిల్ 25 (నిజం చెపుతాం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో సాగుతున్న ఉద్యమకారుల ఆత్మగౌరవం సంక్షేమం ధ్యేయంగా గత ఏడు సంవత్సరాలుగా ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ శుక్రవారం వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల బయోడేటా సేకరణ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులు ప్రతి ఒక్కరు తమ ఉద్యమ నేపథ్యాన్ని సంబంధించిన ఆధారాలను బయోడేటాగా నింపి ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ కు నేటి నుండి మే 5వ తేదీ లోగా అందజేయాల్సిందిగా పేర్కొన్నారు. తొలి బయోడేటా నమోదు పత్రాన్ని ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ ఫోరం నాయకులకు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, కొండూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు సభకు ప్రజలు దండుగా కదలి రావాలి.. గుర్రం నరసింహులు



రాజపేట,ఏప్రిల్25 (నిజంచెపుతాం) ఈనెల 27న వరంగల్ జిల్లా ఎలుకతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు అన్నారు.శుక్రవారం రాజపేటలో సభ విజయవంతం చేయాలని విలేకరుల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, ప్రజలు మళ్లీ కెసిఆర్ పాలననే కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గం లోని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా పార్టీ ముఖ్య నాయకులను కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర యువసేన మండల అధ్యక్షుడు బిల్లకుదురు రాజు, నాయకులు సిరిపంగ మహేష్,నాగపురి పుల్లయ్య,గౌడ శ్రీనివాస్,కర్రె కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు చట్ట సవరణ అమలు చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలి...



ఆలేరు ఏప్రిల్ 25 (నిజం చెపుతాం) కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో అమలు చేసిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును అమలు చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు అమలు చేసి రైతన్నలకు న్యాయం చేయాలని శుక్రవారం నాడు రైతన్నలతో ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాల ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్న జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ముస్లిం నాయకులకే లబ్ధి చేకూరుతుందని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోది వక్ఫ్ బోర్డ్ పై విచారణ చేసి వక్ఫ్ బోర్డు చట్ట సవరణ చేసి పేద ముస్లింలకు ఉపయోగకరంగా చేశారని అన్నారు.పూర్వకాలం నుండి రైతులు సాగు చేస్తున్న భూమి వోక్స్ బోర్డ్ లో ఉండడంతో రైతన్నలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.వక్ఫ్ బోర్డు ని రద్దు చేయడం లేదని కేవలం సవరణలు మాత్రమే జరిగిందని పేద ముస్లింలు గుర్తించాలని కోరారు.దేశ అభివృద్ధి జరగాలంటే బిజెపితోనే సాధ్యమని తెలిపారు.అనంతరం ఆలేరు ఎమ్మార్వో అంజిరెడ్డికి వోక్స్ బోర్డ్ తో ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్,నందగంగేష్,జిల్లా కౌన్సిల్ మెంబర్లు భోగ శ్రీనివాస్,వడ్డేమాన్ నరేందర్,ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి తునీకి దశరథ,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటీకారి కృష్ణ,జిల్లా నాయకులు ఐడియా శ్రీనివాస్,బీజేపీ ఎం జిల్లా అధికార ప్రతినిధి శంకర్,మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన,నాయకులు కళ్లెం యాదగిరి,బైరి మహేందర్ గౌడ్,శేషత్వం అమరేందర్,వడ్డేపల్లి కిషన్,మైదం రాంప్రసాద్,మిట్టపల్లి భాస్కర్,నరసింహారెడ్డి,కంతి రవి,ముదిగొండ సత్యనారాయణ,సుక్కరాజు,శ్యామల శ్రీకాంత్,సారయ్య,ఎలుగుల వెంకటేష్,కృష్ణమూర్తి,జి.పరుశు రాం,అజయ్,చింతకింది భాస్కర్,రైతులు ఎండి భాష,దూడల లక్ష్మణ్,భూచక్రం,కూరెళ్ళ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**-లక్షలాదిగా తరలిరండి**
**-మండల పార్టీ అధ్యక్షులు తుమ్మలవెంకట్ రెడ్డి**



వలిగొండ ఏప్రిల్ 25 (నిజం చెపుతాం)ఈనెల 27న ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు లక్షలాది ప్రజలు విచ్చేసి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ వసంతంలోకి వస్తున్న సందర్భంగా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, వలిగొండ మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయం 9 గంటలకు పార్టీ జెండా ఆవిష్కరణ చేసి బయలుదేరవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి భువనగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వలిగొండ మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సి సి కేంద్రాల వద్ద రైతులకు టెంటు, మంచినీటి సౌకర్యం వసతులు కల్పించాలి

**- సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్.**



డిండి ఏప్రిల్ 25, నిజంచెపుతాం:తెలంగాణ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం డిండి మండలంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సరిపడు కనీస వసతులు ఏర్పాటు చేయాలని సి పి ఐ పార్టీ రైతు సంఘం డిమాండ్ చేస్తుందని నల్లగొండ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మైనొద్దీన్ తెలిపారు.డిండి మండల కేంద్రంలో విలేఖర్లతో మాట్లాడుతూ ముఖ్యంగా ఎండ లు ఎక్కువగా ఉన్నాయని , తక్షణమే ప్రభుత్వం సి సి కేంద్రాల వద్ద రైతులకు సరిపడు టెంట్లు , తాగు నీటి సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు వ్యవసాయ అధికారులు నిత్యం సి సి కేంద్రాల ను సందర్శిస్తూ రైతులకు తగిన , సూచనలు, సలహాలు, ఇవ్వాలని కోరారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.కేంద్రాల్లో ధాన్యం నిల్వ వుంచకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని ,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరారు.

# గుండ్లూరి గూడెం బిటి రోడ్డు పనులు పూర్తి..



మునుగోడు ఏప్రిల్ 25 (నిజం న్యూస్): మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మునుగోడు మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామానికి రూ.ఒక కోటి పదిహేను లక్షలతో మంజూరు అయిన బీటీ రోడ్డు ఈరోజు అడ్డరోడ్డు నుండి గుండ్లోరిగూడెం గ్రామం వరకు 1.5కి మి బీటీ రోడ్డు పూర్తిగా వేయడం జరిగింది ఇట్టి నాణ్యత పనులను పంచాయతీరాజ్ డీఇఇ నాగేశ్వరరావు, ఏఈఈ సతీష్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిలి నాగరాజు,సింగం నరసింహ , దండు దుర్గయ్య,మధుసుధన్ రెడ్డి,శ్రీశైలం పాల్గొన్నారు...

# చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన ఎండి ఖయ్యుం పాషా కు ఘన సన్మానం



చౌటుప్పల్,ఏప్రిల్ 25(నిజం చెపుతాం):చౌటుప్పల్ కోర్ట్ బార్ సోసియేషన్ అత్యధిక మెజార్టీతో ఎన్నికలలో కార్యవర్గ సభ్యులు ఎన్నికైన ఎండి ఖయ్యాం పాషా కు చౌటుప్పల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ యువకుడు, ఉత్సాహవంతుడు మరెన్నో పదవులు అవరోహించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్,దండ అరుణ్ కుమార్,మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం,మాజీ ఉప సర్పంచ్ అన్నమోని గోవిందు,ఉప్మాగుల రమేష్,మోగుదాల రాకేష్,బత్తుల వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# దండు మల్కాపురం ఇండస్ట్రియల్ పార్క్ వద్ద ఐఎన్టియుసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

చౌటుప్పల్,ఏప్రిల్25 (నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మంల పరిధిలోని దండు మల్కాపురం ఇండస్ట్రియల్ పార్క్ ఆవరణలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ వారు తాత్కాలికంగా నిర్మించుకున్న ఐఎన్టియుసి దిమ్మె,జెండాను తాత్కాలిక షెడ్డును ధ్వంసం చేసిన ఇండస్ట్రియల్ పార్క్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఇండస్ట్రియల్ పార్క్ ఎదురుగా ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్ ఆధ్వర్యంలో నేతలు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్వంసం చేసిన ఐఎన్టీయూసీ దిమ్మెను,షెడ్డులో యాజమాన్యం పునర్ నిర్మించాలని,జెండా దిమ్మెను ధ్వంసం చేసినందుకు గాను తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య,బ్లాక్ అధ్యక్షులు కంచర్ల జంగయ్య, ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్,మండల




ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ చాంద్ పాషా,ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షుడు దౌడీ యాదగిరి,సభ్యులు ఎస్.మల్లేష్,డి.మల్లేష్ నరసింహ్మా,నగేష్,గలాబ్,నవీన్,లింగారెడ్డి,వినయ్,తదితరులు పాల్గొన్నారు.

# పట్టాభి స్మారక భవనాన్ని నిర్మించాలి....

మచిలీపట్నం, ఏప్రిల్ 25,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.స్వాతంత్ర్య సమర యోధుడు,ఆంధ్రాబ్యాంకు వ్యవస్థాపకుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనాన్ని వెంటనే నిర్మించాలని నిర్మాణ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.పట్టాభి స్మారక భవన నిర్మాణం కు సంభందించి హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కమిటీ సభ్యులు బందరు నగర పాలకసంస్థ కమీషనర్ బాపిరాజు కు అంద చేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో భవన నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.స్వాతంత్ర్య సమరయోధుడు కు ఇవ్వాల్సిన గౌరవాన్ని కూడా ఇవ్వలేదని విమర్శించారు.కేవలం వ్యక్తిగత ద్వేషంతో మహోన్నత వ్యక్తి కోసం నిర్మించాల్సిన భవనాన్ని మాజీ మంత్రి పేర్ని నాని అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బందరులో ఆంధ్రాబ్యాంకు ను స్థాపించారని,ఎన్నో వేలమందికి ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు లభించాయని గుర్తు చేశారు.అటువంటి మహనీయుడి జ్ఞాపకార్థం బందరులో స్మారక భవనాన్ని నిర్మించాలని తలపెడితే అడ్డుకున్నారని ధ్వజమెత్తారు.వైసిపి కార్యాలయానికి కోట్లు ఖర్చు పెట్టారు కానీ,గొప్ప వ్యక్తి పేరు మీద భవన నిర్మాణానికి మాత్రం చేతులు



రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అంశాన్ని ఎజెండాలో పెట్టీ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆమోద పొందేవిధంగా కమీషనర్ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సోడిసెట్టి బాలాజీ రావు,పీవీ.ఫణి కుమార్,ధూళిపాళ్ల శ్రీరామ చంద్ర మూర్తి,సూరిసెట్టి హరికృష్ణ,పుప్పాల ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# జమ్ము కాశ్మీర్ లో టెర్రరిస్టుల ఘాతుకానికి నిరసనగా చౌటుప్పల్ బార్ అసోసియేషన్ సభ్యుల విధుల బహిష్కరణ

చౌటుప్పల్,ఏప్రిల్ 25(నిజం చెపుతాం): ఈనెల 22వ రోజున జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా శుక్రవారం చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి,కోర్టు విధులను బహిష్కరించి బార్ అసోసియేషన్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ దాడిలో చనిపోయిన పర్యాటకుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి మరియు ఉపాధ్యక్షులు రాపోలు వేణు జాయింట్ సెక్రెటరీ పల్లె స్వాతి, కోశాధికారి జిల్ల రమేష్,లైబ్రరీ సెక్రెటరీ జక్కర్తి శేఖర్ లేడీ రిప్రెసెంటేటర్ నకిరే కంటి జ్యోతి కార్యవర్గ సభ్యులు ఖయ్యూం పాష మరియు మాజీ అధ్యక్షులు ఉడుగు




శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉపాధ్యక్షులు తాడూరు పరమేష్ మరియు సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి,తడక మోహన్,మక్తాల నరసింహ,పాల పరమేష్,చామట్ల జంగయ్య,గర్దాసు రాఘవేందర్,పిట్టల భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని కంచి విగ్రహాలు చోరీ..





పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలం (నిజం) రిపోర్టర్ ఏప్రిల్ 25 యు కొత్తపల్లి : ఉప్పాడ గ్రామం నాయకర్ కాలనీ వన్ లో శ్రీరాముని ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు శ్రీరాముని, సీతాదేవి, లక్ష్మన్ల కంచి విగ్రహాలను దొంగలించారు. సుమారు 50 నుంచి 60 వేల రూపాయలు ఉంటాయని గ్రామస్తులు వాపోయారు. శ్రీరామ నవమి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశామని అనంతరం స్వామి వారి ఆదాయం లెక్కలు తేల్చేందుకు గ్రామస్తులందరం కూర్చుని లెక్కలు తెలుస్తుండగా ఇంతలో గుడి లోని విగ్రహాలు కనిపించలేదని గ్రామస్తులు తెలిపారు. పోలీసు వారు దర్యాప్తు చేసి చోరీకి పాల్పడిన వారిని పట్టుకుంటామాని కొత్తపల్లి ఎస్సై వెంకటేష్ తెలిపారు

# టేటీడీ కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.యం

పిఠాపురం నియోజకవర్గం యు కొత్తపల్లి (నిజం) రిపోర్టర్ ఏప్రిల్ 25 : రూ.2 కోట్ల రూపాయలతో యు. కొత్తపల్లి ఉప్పాడ లో నిర్మించనున్న టీటీడీ కళ్యాణ మండపం నిర్మాణానికి డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. శుక్రవారం ఆయన పిఠాపురం నియోజకవర్గం యు. కొత్తపల్లి ఉప్పాడ గ్రామంలో తిరుమలలో రూ.2 కోట్ల అంచన వ్యయ నిధులతో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కళ్యాణమండపం నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. అనంతరందేవాదాయ ధర్మదాయ శాఖకు సంబంధించి రూ. 132 లక్షల నిధులతో గొల్లప్రోలు గ్రామంలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానం నూతన ఆలయ ప్రాకార మండపం, చేబ్రోలు గ్రామంలో రూ.48 లక్షల అంచన నిధులతో శ్రీ సీతారామ స్వామి దేవస్థానం ఆలయ కాలక్షేపం మండపం మరియు



రథశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం.. ఈ కార్యక్రమంలో పలువురు కోటమి నాయకులు పాల్గొన్నారు

# బందరులో మలేరియా దినోత్సవ ర్యాలీ...

మచిలీపట్నం, ఏప్రిల్ 25,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద నుండి ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శర్మిష్ఠ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ప్రజలు తమ పరిసరాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి సూచించారు.ప్రాణాంతకమైన వ్యాధి కాకపోయినా నిర్లక్ష్యం వహించడం సరికాదని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి బి.రామారావు,ఉద్యోగుల సంఘం నాయకుడు భట్రాజు సూరి బాబు,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# సివిల్స్ 94 ర్యాంకు సాధించిన పిఠాపురం వాసిని అభినందించిన డిప్యూటీ సీఎం...

కాకినాడ జిల్లా పిఠాపురం నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 25:యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ 94వ ర్యాంకు సాధించిన పిఠాపురం పట్టణానికి చెందిన చక్కా స్నేహిత్ శుక్రవారం పిఠాపురం రథాల పేటలోని అంబేద్కర్ సామాజిక భవనంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిశారు. ఈ సందర్భంగ ఆయన సివిల్ సర్వీస్ విజేత స్నేహిత్ ను అభినందనలు తెలియజేశారు.



# కంచి విశ్వవిద్యాలయంలో ప్రవేశాలు...

**- 27న చల్లా కళ్యాణ మండపంలో అవగాహన సదస్సు..**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 25:- కంచిలోని కామకోటి యూనివర్సిటీకి చెందిన చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేట్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్స్ ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కంచి పీఠం ప్రతినిధి, వేద పురోహితులు ఆకెళ్ళ మురళీకృష్ణ శర్మ తెలిపారు. దీని నిమిత్తం యూనివర్సిటీ విశ్వవిద్యాలయ యాజమాన్య, అధ్యాపకులతో ఈ నెల 27 తేదీన కాకినాడ విద్యుత్ నగర్లో ఉన్న చల్లా కళ్యాణమండపంలో ఉదయం 10 గంటల నుంచి ఐదు గంటల వరకు అవగాహన సదస్సు, చేరేందుకు ప్రవేశాల దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. శుక్రవారం చల్లా కళ్యాణమండపంలో ఆకెళ్ళ మురళీకృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ధర్మం ఎలా ఉండాలో జీవితంలో ఎలా ఉన్నత స్థితికి చేరాలనేది, క్రమశిక్షణకు సంబంధించి విద్యను నేర్పుతారన్నారు. ఇంజనీరింగ్ విద్యతోపాటుగా ఇంకా ఎంసీఏ, ఎంబీఏ, ఎంటెక్ వంటి విద్య నిమిత్తం యూనివర్సిటీలో విద్యను బోధిస్తారన్నారు. అలాగే విద్యార్థులకు ఉపకరణాలు హాస్టల్ వంటి సదుపాయాలు ఈ కంచి పీఠం ఆధ్వర్యంలో జరిగే ఈ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల్లో విద్యను అభ్యసించడం ద్వారా ధర్మం, మంచి అలవాట్లు కలుగుతాయన్నారు.



తద్వారా వారు ఉన్నత స్థితికి చేరి ఉద్యోగంలో రాణించవచ్చని చెప్పారు. అలాగే తిరుపతిలో కంచి పీఠం ఆధ్వర్యంలో పాఠశాలలో బ్రాహ్మణ బాలికలకు ఉచిత విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే కంచి ఆధ్వర్యంలో సిబిఎస్ సిలబస్ చెన్నై, పాదిలి, ఇంకా తెలంగాణ వంటి ప్రాంతాలలో ఉన్న పాఠశాలలో విద్యను బోధిస్తున్నట్లు మురళీకృష్ణ చెప్పారు. కంచి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు చేరి తమ ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకెళ్ళ మురళీకృష్ణ తెలిపారు ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘం నాయకులు చల్లా నిరంజన్ శ్రీనివాస్, దేవత పుత్రరావు, సరిపెల్ల శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 25(నిజం న్యూస్)అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో వారి ఆశయసిద్ధికై దోపిడి వర్గ నిర్మూలన కోసం , ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని ఎంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అన్నారు .నర్సంపేట మండలం , మాదన్నపేట గ్రామంలో అమరవీరుల సంస్మరణ బహిరంగ సభను గ్రామ పార్టీ కార్యదర్శి అనుమల రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది .తొలుత అమరవీరుల స్మారకార్థం నిర్మించిన స్థూపం వద్ద పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది .అనంతరం వారి మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు .ఆనాడు కామ్రేడ్ ఓంకార్ గారి నాయకత్వంలో వరంగల్ జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించబడ్డాయని ,ప్రజా పోరాటాలను చూసి ఓర్వలేని దోపిడి వర్గ పాలకులు ప్రజా ఉద్యమాలపై కక్ష కట్టి ఆణిముత్యాలు లాంటి నాయకులను హత్య చేశారని ,వారు భౌతికంగా దూరమైనా వారి ఆశయాలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు .వారి త్యాగాలు వృధా కావన్నారు .రాష్ట్రంలో ప్రజా సమస్యలు తీవ్రంగా పెరిగిపోయాయని ఎన్నో ఆశలు , ఆకాంక్షలతో ప్రజలు కాంగ్రెస్ ను అధికారంలోకి తెస్తే నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని విమర్శించారు .అమరవీరులు చూపిన బాటలో ప్రజా సమస్యలపై సమర శీల పోరాటాలు నిర్మిస్తామని ఆయన తెలిపారు .సభలో ప్రముఖ కవి ,గాయకులు యోచన కళాబృందం ,ఐక్య ప్రజానాట్యమండలి కళాబృందం నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో



ఆకట్టుకున్నాయి .ఈ సభలో పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దారపు రమేష్ , ప్రముఖ కవి గాయకులు ,యో చన , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి ,ఎన్ రెడ్డి హంస రెడ్డి ,మంద రవి ,కన్న వెంకన్న ,మాస్ సావిత్రి , గడ్డం నాగార్జున , ఎండి రాజా సాహెబ్ , కొత్తకొండ రాజమౌళి ,కనకం సంధ్య ,కేశెట్టి సదానందం ,ఎండి మా షూక్ ,ఎల్లబోయిన రాజు ,కల కోట్ల యాదగిరి ,మార్త నాగరాజు ,సుధా , కర్నె సాంబయ్య ,గుర్రం రవి , ఆకుల రాజేందర్ ,వక్కల రాజమౌళి ,కొప్పుల సమ్మక్క ,వైనాల పద్మ ,కేశెట్టి శ్రీను , అల్లం నరసయ్య ,అమరవీరుల కుటుంబ సభ్యులు ,ప్రముఖ కళాకారులు తాళ్ల సునీల్ , గాదెపాక బాబు ,బరిగల రవీందర్ ,రావుల శంకర్ ,అనిల్ కర్ణ ,నరసింహ ,సింగన బోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు .

# పదవ తరగతి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించిన డిప్యూటీ సీఎం..

కాకినాడ జిల్లా పిఠాపురం నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 25:కాకినాడ పాఠశాల విద్యాశాఖకు సంబంధించి పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన కాకినాడకు చెందిన ఎల్ల నేహాంజని(600), గొల్లప్రోలు జిల్లా పరిషత్ హై స్కూల్ చెందిన తోట పుష్పాంజలి (594) ని శుక్రవారం పిఠాపురం రథాల పేటలోని అంబేద్కర్ సామాజిక భవనంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు



# భూభారతి చట్టం - రైతుల చుట్టం..

**- భూ భారతి చట్టంపై రైతులందరు అవగాహన కలిగి ఉండాలి.**
**- ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం...**
**- భూ భారతి ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్ లైన్ మనిటరింగ్ ఉండాలి...**
**- వ్యక్తులు తప్పులు చేయకుండా వ్యవస్థలో మార్పులు చేయాల్సిన అవసరం ఉంది...**
**- రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పని చేయాలి. ఆ దిశగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి...**
**- భూ రికార్డులలో తప్పులను సరిదిద్దడానికి, రైతులకు మెరుగైన సేవలు అదించడానికి భూ భారతి - 2025 ఆర్ఆర్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని గౌరవ మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ తెలిపారు..**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25, (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రైతువేదికలోమహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి వినిపించి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం - 2025 పై అవహన కల్పించారు.ఈ సమావేశం సందర్భంగా జమ్ము కశ్మీర్ పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు. రైతులు అడిగిన సందేహాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు.అనంతరం ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ,ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించడానికి అవకాశం లభించిందని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టలను రూపొందించుకుంటున్నామని తెలిపారు.1971లో ఆర్ఆర్ చట్టం, 2020లో ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు.గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్లైన్ మానిటరింగ్ ఉండాలని సూచించారు.రైతులు ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవాలి ఆన్ లైన్ లోనే స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు ఉండే విధంగా ఆన్లైన్ మానిటరింగ్ సిస్టంను రూపొందించాలని కలెక్టర్ కి సూచించారు. వ్యక్తిగతంగా తప్పులు చేయడానికి అవకాశం లేకుండా వ్యవస్థను అవినీతి రహితంగా మార్చినప్పుడే ప్రజలకు మేలుజరుగుతుందని వెల్లడించారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల,స్థానిక తహసిల్దార్ , ఎంపిడిఓ , సంబంధిత అధికారులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల దుష్ఫలితాలపై అవగాహన కల్పించిన పిఎమ్ఆర్సి డిగ్రీ విద్యార్థినిలు




ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యురో : తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల నందు ఏటూర్ నాగారం పోలీస్ శాఖ వారి సమన్వయంతో మాదక ద్రవ్యాల వినియోగం వాటి వల్ల కలిగే దుష్ఫలితాలను డిగ్రీ కళాశాల విద్యార్థినీలు చక్కని వీధి నాటకం రూపం లో ఏటూర్ నాగారం ఐటీడీఏ ఆవరణ ప్రాంగణంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి శ్రీవాణి, ఎస్సై తాజుద్దీన్, ఐటిడిఏ అధికారులు,కళాశాల సిబ్బంది, విద్యార్థినిలు, ప్రజలు పాల్గొన్నారు .డ్రగ్స్ వినియోగం వల్ల యువత ఏవిధంగా తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారో కుటుంబ కథ నేపథ్యంతో విద్యార్థినిలు చక్కగా ప్రదర్శించారు.

## పెండింగ్ భూ సమస్యలకు భూభారతితో మోక్షం

**- కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ధరణి కారణంగా యేండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం వెంకటాపురం మండలం పాత్రాపురం గ్రామం లోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పు చేయకుండానే రైతులను, అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలోని లోపాలు రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యలకుఉసిగొల్పాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఎంతోమంది మేధావులు, రాజకీయ నాయకులు, రైతు సంఘాల నాయకులు, అధికారులతో చర్చించి మెరుగైన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు నిర్ణయించారని తెలిపారు. వారి సూచనలు, సలహాలు మేరకు భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు.ఈ చట్టం ద్వారా పేరుకుపోయిన భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉండడం ద్వారా రైతులు అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులకు అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని చెప్పారు. వారసత్వ భూముల మ్యూటేషన్ కు ఈ చట్టంలో సత్వర పరిష్కారం లభిస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి అవగాహన కల్పించారు. ధరణి రికార్డులను భూభారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు

## ఉగ్రదాడిలో చనిపోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన ముస్లింలు

**- ఉగ్రవాదానికి కుల మతాలు ఉండవన్న ముఫ్తీ అలంగీర్.**
**మహమ్మద్ ఖాన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ తెలంగాణ ముస్లిం సంఘాలజేఏసీ.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25,( నిజం న్యూస్).మహబూబాబాద్ లోని మునిసిపాలిటి ఆఫీస్ ఎదురుగా ఉన్న ఉమర్ ఫారుఖీ మసీదులో శుక్రవారం నమాజ్ అనంతరం కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులలో చనిపోయిన హిందూ, క్రిస్టియన్, ముస్లిం సోదరుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతినిమహబూబాబాద్ ముస్లింలు తెలియజేస్తూ ఉగ్రవాదానికి, పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముఫ్తీ అలంగీర్ మాట్లాడుతూ –"ఉగ్రవాదానికి కులము, మతం అంటూ ఉండదని, హింసకాండే దానికి ప్రధానమని, కాశ్మీర్లో చనిపోయిన వాళ్లు హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు కాదని, మానవులని"మానవత్వం"ఉన్న వాళ్ళందరూ ఈ చర్యను తీవ్రంగా ఖండించాలి" అన్నారు. దేశంలోని ముస్లింలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పనిచేయాలని, ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న దాన్ని అడ్డుకోవాలని, శాంతితో, సహనంతో మెలగాలని దేశ ముస్లిం లందరికీ పిలుపునిచ్చారు.అనంతరం ఉగ్రవాదానికి, పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముస్లిం జేఏసీ రాష్ట్ర%జూ% ఆర్గనైజింగ్ సెక్రెటరీ అహ్మద్ ఖాన్, మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అజీజ్, ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్, జాకీర్, ఖాన్ ఇస్మాయిల్ ఖాన్, అబ్దుల్ సత్తార్, నిజాం, హకీమ్, అబ్దుల్ రహీం,



మఖ్బూల్,బదర్,సలీం,సాజిద్, జావీద్, నజీర్, అలీం, ఆర్టిస్ట్ బాబా, ఆబిద్, కలీం,పాషా, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన జిల్లా వైద్యశాకాధికారి గోపాల్ రావు...

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: "ప్రపంచ మలేరియా దినోత్సవ "ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు జెండా- ఊపి ప్రారంభించినారు. ఈ ర్యాలీ జిల్లా ప్రధాన హాస్పటల్ ములుగు నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ మీటింగ్ వరకు, దోమల అంతం -మన పంతం, దోమతెరలువాడండి ,పరిసరాలను- పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారంబి డ్రైడేను పాటించాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని, నీటి నిల్వ లపై మూతలు పెట్టుకోవాలని, మొదలగు నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. అనంతరం రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు వెంకటాపురం( ములుగు) సిబ్బందితో ఏర్పాటుచేసిన మీటింగ్ ను ఉద్దేశించి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .గోపాలరావు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ప్రపంచ మలేరియా దినోత్సవం జరుపుకోవడం ప్రజలలో అవగాహన పెంపొందించడం కొరకేనని," మలేరియా వ్యాధి అంతం- అది మనతోనే సాధ్యం" అనే ఈ సంవత్సరం థీమ్తోపనిచేయాలని,మలేరియా వ్యాధి నియంత్రణలో ప్రజలు భాగస్వాములు అయినప్పుడే మలేరియా వ్యాధిని అరికట్టవచ్చునని వైద్య ఆరోగ్యశాఖ మరియు పంచాయతీరాజ్ శాఖలు సంయుక్తంగా పనిచేసి, మలేరియా వ్యాధి వ్యాప్తిని మరియు మలేరియా వ్యాధిని నియంత్రించవచ్చునని తెలిపారు. అనంతరం "మలేరియా వ్యాధిని - అంతం చేయాలని" వైద్య ఆరోగ్య శాఖతో , డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాల్ రావు " ప్రతిజ్ఞ ను" చేయించారు. నీటి నిల్వలు లేకుండా చేయడం, నీటి నిలువులపై మూతలు పెట్టుకోవడం మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం లాంటి చర్యలు చేపడితే దోమలు పుట్టకుండా చేయవచ్చునని, దోమతెరలు వాడడం, శరీరాన్ని పూర్తిగా కవర్ అయ్యే దుస్తులను ధరించడం, మస్కిటో కాయలను వాడడం లాంటివి చేయబడితే దోమలు కుట్టకుండా చేయవచ్చునని తెలిపారు. దానితోపాటు ప్రతి శుక్రవారం" డ్రైడేను "పాటించడం లాంటివి కూడా చేయాలని తెలిపారు. అటు తరువాత జిల్లా ప్రోగ్రాంబి కీటక జనిత నియంత్రణాధికారి డాక్టర్. చంద్రకాంత్ మాట్లాడుతూ, వర్షాకాలంలో నీటి నిల్వలు ఉన్న కాలువలపై, ఆంటీ లార్వా స్ప్రే చేయడం, నీటి నిలువలలో ఆయిల్బాల్ వేయడం, వైద్య సిబ్బంది గ్రామాలలో, గ్రామసభలు, శానిటేషన్, పొదుపు సంఘాలు, యువజన సంఘాలతో మీటింగ్ నిర్వహించినప్పుడు దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా తీసుకోవలసిన నివారణ చర్యలపై ప్రజలకు మలేరియా వ్యాధి పట్ల అవగాహన కల్పించాలని, గ్రామాలలో గ్రామపంచాయతీ సిబ్బంది సహాయ సహకారాలను తీసుకొని, దోమల వ్యాప్తిని అరికట్టాలని తెలిపారు. మలేరియా



వ్యాధి తీవ్రత ఉన్న ప్రాంతాలకు దోమతెరలు పంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో. సంపత్, ఏ ఎం ఓ దుర్గారావు, సబ్ యూనిట్ ఆఫీసర్ .సాంబయ్య సూపర్వైజర్స్ దేవమ్మ ,నిర్మల మేరి, కమల, ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్ ,వెంకట్ రెడ్డి ,రాజయ్య, హరి హరినాథ్ ,రవి, పూల్ బంద్, ఉమా ,కౌసల్య, అప్సర, రమా, తిరుమల ,కల్పన ,ఉపేంద్ర, అనురాధ ,శారద, లత మరియు రాయి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెంకటాపురం ఆరోగ్య కేంద్రాల( ములుగు)ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనుకోట పట్టణంలోని 35 వ వార్డులో మహిళలకు బొట్టుపెట్టి ఆహ్వానించిన సత్యవతి రాథోడ్...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25,( నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 35 వార్డ్ లో (చలో వరంగల్) బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు తరలిరావాలని ఇంటింటి ప్రచారంలో పాల్గొని మహిళలకు బొట్టుపెట్టి బిఆర్ఎస్ సభకు ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి, శ్రీమతి సత్యవతి రాథోడ్, కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బాణోత్ శంకర్ నాయక్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గద్దె రవి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్,అశోక్ నాయక్, జనార్ధన్, గోరంట్ల రాజు,మహమ్మద్ షరీఫ్,రంజిత్,సుధాగాని



మురళి,సుమన్ తదితరులు.

## గార్ల లో నల్ల బ్యాడ్జీలతో ముస్లిమ్‌ల నల్ల బ్యాడ్జీలతో నిరసన

గార్ల, ఏప్రిల్ 25, నిజం న్యూస్:బీ పహల్గాం లో టెర్రరిస్టుల దాడిని నిరసిస్తూ శుక్రవారం గార్లలో ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. జుమా నమాజు తర్వాత గార్ల జమా మసీదు ఎదుట సెంటర్ నందు టెర్రరిస్టులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ అమాయకులైన టూరిస్టులపై టెర్రరిస్టులు కాల్పులు జరిపి హత్యలు చెయడం ఘాతుకమైన చర్యని, ఈ సంఘటన పాల్పడిన టెర్రరిస్టులను కఠినంగా శిక్షించాలని, మరోసారి ఈ విధంగా జరగకుండా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గార్ల జమా మసీదు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మహ్మద్ షఫీయోద్దీన్, షేక్ బుడాన్, ఉపాధ్యక్షుడు మహ్మద్ రహీం, సభ్యులు మహ్మద్ జల్ఫేఖర అలీ, షేక్ యాకుబ్ జానీ,ఎస్కే ఆఫ్జల్, మహ్మద్ అజారుద్దీన్, మహ్మద్ అబ్దుల్ హకీం, మహ్మద్ హైమద్, షేక్ సత్తార్, షేక్ యాకుబ్ పాష, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# భూభారతి చట్టం 25, అవగాహన సదస్సు...

**- మహబూబాబాద్, కే సముద్రం మండలాలలోని రైతు వేదికలలో సదస్సు.**
**- భూ సమస్యల పరిష్కారానికి "భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025", గొప్ప వేదిక.**
**- సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం.**
**- రెవెన్యూ సదస్సు వేదికగా పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళి.**
**- చారిత్రాత్మకమైన గొప్ప చట్టం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం.**
**- క్షేత్రస్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారం.**
**- నారాయణపురం, పెరువాడ గ్రామాల భూ సమస్యలకు పరిష్కారం కోసం కృషి చేస్తాం.**
**- జిల్లా కలెక్టర్, అద్వైత్ సింగ్ కుమార్, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25,( నిజ%శీ% న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు శుక్రవారం మహబూబాబాద్ , కేసముద్రం మండలాల రైతు వేదికలలో , జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అంశాలపై అవహన కల్పించారు, ఈ సందర్భంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ , మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా చారిత్రాత్మకమైన నూతన భూభారతి చట్టం అని, సామాన్య ప్రజలకు క్షేత్రస్థాయిలోనే భూ సమస్యల పరిష్కారం, నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని,రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులనునియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్‌హోచేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజనల్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని,దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.హొప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో సర్వే చేసి, హద్దులు, నక్ష సిద్ధం జరుగుతుందన్నారు,నారాయణపురం, పెరువాడ గ్రామాల భూ సమస్యల పరిష్కారం కోసం నూతన చట్టంఎంతోఉపయోగపడుతుందని, అవసరమైతే ముఖ్యమంత్రి గారితో స్వయంగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని చెప్పారు,గత ధరణి వ్యవస్థ నిర్లక్ష్యం వలన అనేక మంది రైతులు ఇబ్బందుల పాలు అయ్యారని, ప్రస్తుత చట్టం ద్వారా క్షేత్రస్థాయిలోనే భూ సమస్యను పరిశీలించి పరిష్కరించడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని మే జూన్ నెలలో పూర్తిస్థాయిలో భూభారతి చట్టం అమలులోకి రానుందని తెలిపారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజే ఈ చట్టాన్ని ప్రవేశపెట్టారని గుర్తుకు చేశారు, తన వద్దకు వచ్చే సమస్యలు 80% భూ సమస్యలు మాత్రమే ఉండేవని తెలిపారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ప్రభుత్వం మంత్రివర్గం తీసుకున్న గొప్ప చారిత్రాత్మకమైన నూతన భూభారతి చట్టం అని అన్ని సమస్యల పరిష్కారానికి వేదిక అవుతుందని అన్నారు,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ,మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయమైన సేవలు అందుతాయని, ఈ



చట్టం ముఖ్యంగా విప్లవంతత్వం మైంది.గత ధరణిలో రెవిన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని అన్నారు,ప్రస్తుతం చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, తద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన విస్తృత స్థాయిలో సహాయం అందుతుందన్నారు, క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం వెసులుబాటుకల్పించింది.గ్రామ, మండల, డివిజనల్ స్థాయి, జిల్లాస్థాయి లలో దరఖాస్తులను పరిశీలించి ఎవరి పరిధిలో ఉంటే వారే పరిష్కరించడానికి కోసం నూతన చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అందుకు ప్రభుత్వం గ్రామ పాలన అధికారి, సర్వేయర్లను నియమించుకోవడం జరుగుతుందని అన్నారు, ఎవరికి కేటాయించిన సమయాలలో వారు పక్కాగా సమస్యపరిష్కరించాలన్నారు,విప్లవాత్మకమైన ఈ పథకం ద్వారా సామాన్య రైతు ప్రతి ఒక్కరు న్యాయమైన ఉచిత సేవలను త్వరితగతిన పొందుతారని సూచించారు,రానున్న రోజుల్లో ప్రభుత్వ సూచనల మేరకు గ్రామసభలు నిర్వహించి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, మాట్లాడుతూ నూతన చట్టంపై రైతులకు సవివరంగా తెలియజేశారు, మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, రైతులు వెంకన్న, యాకూబ్ రెడ్డి, తదితరులు భూ సమస్యల పరిష్కారం కోసం అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ ఎమ్మెల్యే అదనపు కలెక్టర్లు సమాధానం ఇచ్చారు,ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, స్థానిక తహసిల్దారులు భగవాన్ రెడ్డి, రాగం ఎర్రయ్య, ఎంపిడిఓలు రఘుపతి రెడ్డి, క్రాంతి , వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## గిరిజనులకు నూతన దుప్పట్లు పంపిణీ

**- పసరా ఎస్సై ఎ. కమలాకర్**



గోవిందరావుపేట ప్రతినిధి ఏప్రిల్ 25 (నిజం చెపుతాం) మండలంలోని దేవుని గుట్ట గుత్తి కోయ గిరిజనులకు ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు ఎస్సై ఏ. కమలాకర్ నూతన దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులకు సహకరించడం, ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని, సంఘ వ్యతిరేక శక్తులకు సహకరించి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. గూడెం లోకి అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే తమకు సమాచారం అందించాలని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని వారికి తగిన పారితోషకం అందిస్తామని పస్రా ఎస్సై ఏ. కమలాకర్ తెలిపారు.

## 108,102,పార్థివ వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తెలంగాణ రాష్ట్ర ఫ్లీట్ హెడ్ గిరీష్ బాబు



గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25(నిజం చెపుతాం న్యూస్)గద్వాల జిల్లా 108,102,పార్థివ వాహనాలను తెలంగాణ రాష్ట్ర ఫ్లీట్ హెడ్ గిరీష్ బాబు ఆకస్మికంగా తనకి చేయడం జరిగింది.ఈ తనిఖీలు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ రత్నమయ్య పాల్గొన్నారు.ఈ ఆకస్మిక తనిఖీలు గద్వాల్ హాస్పిటల్ 108 అంబులెన్స్ రికార్డులను మరియు అంబులెన్స్ పరికరాల యొక్క పనితీరును మరియు సిబ్బంది యొక్క పనితీరును పరిశీలించడం జరిగింది అదేవిధంగా 102 అమ్మఒడి వాహనాన్ని కూడా తనిఖీ చేయడం జరిగింది.గర్భిణీలకు సకాలంలో సేవలు అందించాలని సూచించారు అదేవిధంగా వాహన నిర్వాహనని కూడా సరిగ్గా చేసుకోవాలని వివరించారు.అంబులెన్స్ లను జాగ్రత్త గా నడపాలని ఎల్లపుడూ ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించాలని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఈఎంటీ లు,పైలట్ లు పాల్గొన్నారు.

## పహల్గాంలో జరిగిన ధాడికి నిరసనగ మజీద్ లో ప్రార్ధనలు చేసిన ముస్లింలు



తంగళ్లపల్లి, ఏప్రిల్ 25, లి(నిజం చెపుతాం): రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల మదీనా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మొన్నటి రోజున జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్ గ్రామంలో మన ఇండియన్ సిటిజన్స్ పైన ముష్కరులు అమానుషంగా దాడి చేసి అనేక మంది మరణాలకి కారణమైన వారి దుశ్చర్యలను ఖండిస్తూ, జరిగిన ధాడికి నిరసగా నమాజ్ సమయంలో ముస్లిం సోదరులు, నల్ల బ్యాడ్జి ధరించి రెండు నిమిషాలు మౌనం పాటించి చనిపోయిన వారికి ఆత్మ శాంతించాలని శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ హమీద్ మదీనా మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి ఖాసీం, గౌస్ ఉద్దీన్, హైదర్, బాబా, మౌలానా, అక్రమ్ రాజా, ఇమామ్, సలీం ఖాలీద్, మహమూద్, రఫీక్, ఇమామ్, జానీ, ఉస్మాన్, హసేన్, నజీమ్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## పహల్గాం మృతులకు శ్రద్ధాంజలి ఘటించిన ముస్లీములు



తంగళ్లపల్లి, ఏప్రిల్ 25, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండల సారంపెల్లి గ్రామంలో అయేష్ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మొన్నటి రోజున జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్ గ్రామంలో మన ఇండియన్ సిటిజన్స్ పైన ముష్కరులు అమానుషంగా దాడి చేసి 27 మంది మరణాలకి కారణమైన వారి దుశ్చర్యలను ఖండిస్తూ, నమాజ్ సమయంలో ముస్లిం సోదరులు, నల్ల బ్యాడ్జి ధరించి రెండు నిమిషాలు మౌనం పాటించి చనిపోయిన వారికి ఆత్మ శాంతించాలని శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకుడు షేక్ అబూబకర్, మస్జిద్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎండీ ఖాసీం, ఎండీ యాసిన్, ఎండీ జాఫర్, ఎండీ ఫరూక్, ఎండీ నజీర్, ఎండీ ఖాదర్, ఎండీ అషిఫ్, ఎండీ ఇర్ఫాన్,ఎండీ సల్లు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 2 కోట్ల 31 లక్షల రూపాయల అంచనా



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 2 కోట్ల 31 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డివిజన్ అభివృద్ధిలో భాగంగా రేపు అనగా 26-04-2025 శనివారం రోజున సీసీ రోడ్ల నిర్మాణ పనులకు పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, సంబంధిత జిహెచ్ఎంసి అధికారులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శంకుస్థాపన కార్యక్రమం వివరాలు. ఉదయం 09:30 గంటలకు పాపిరెడ్డి నగర్ లోని గాంధీ విగ్రహం వీధిలో రూ. 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టేబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. ఉదయం 09:45 గంటలకు పాపిరెడ్డి నగర్ లోని సబ్ స్టేషన్ రోడ్డు వద్ద రూ. 1 కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన. ఉదయం 10:00 గంటలకు రాజీవ్ గృహకల్పలో రూ. 51 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన.ఉదయం 10:15 గంటలకు మస్జీద్ బండలో రూ. 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన. కావున శేరిలింగంపల్లి డివిజన్ లోని సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్లు, బస్తీ కమిటీ మెంబర్స్, బూత్ కమిటీ మెంబర్స్, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు తదితరులు సకాలంలో విచ్చేసి సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమములను విజయవంతం చేయగలరని మనవి.

## లంగర్ హౌస్ లో ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్



గండిపేట్, ఏప్రిల్ 25 (నిజం చెపుతాం): ఆహ్లాదాన్ని పంచడంతోపాటు ఆలోచింపజేసే విధంగా ఎగ్జిబిషన్లు ఉండాలని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మమ్మద్ కౌసర్ మోయినుద్దీన్ అన్నారు. వేసవికాలంలో విద్యార్థులకు ఆలోచన శక్తిని పెంచే విధంగా ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్వాన్ నియోజకవర్గంలో లంగర్ హౌస్ డివిజన్లోని బాపుఘాట్ సమీపంలో ఏర్పాటు చేసిన ఇన్ఫాంట్ హ్యాండ్లూమ్ హ్యాండీక్రాఫ్ట్ లండన్ సిటీ థీమ్ ఎగ్జిబిషన్ను ఎమ్మెల్యే కౌసర్ మోయినుద్దీన్ , కార్పొరేటర్ ఎం డి నసీరుద్దీన్, నిర్వాహకులు రాబ్సన్తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులలో చిన్నారులు ఎగ్జిబిషన్ను సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు వజీ ఉజ్జమసిద్ధికి, మహమ్మద్ హా రున్ ఫర్ ఆన్, ఆమీర్ తదితరులు పాల్గొన్నారు.

## లంగర్ హౌస్ లో ట్రాఫిక్ పోలీసులు మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్...

**- మైనర్ పట్టుబడితే 25 సంవత్సరాల వయసు వరకు నో డ్రైవింగ్ లైసెన్స్...**
**- సంవత్సరం పాటు ఓనర్ ఆర్ సి సస్పెండ్... మైనర్ తండ్రి పై కేసు నమోదు...**



గండిపేట్, ఏప్రిల్ 25 (నిజం చెపుతాం): మైనర్లు బండి నడిపి పట్టుబడితే ఆ మైనర్ కు 25 సంవత్సరాల వయసు వరకు డ్రైవింగ్ లైసెన్స్ రాదు అని ట్రాఫిక్ లంగర్ హౌస్ ఇన్స్పెక్టర్ అంజయ్య తెలిపారు. ట్రాఫిక్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మైనర్ డ్రైవింగ్ పై గత 25 రోజులుగా స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శుక్రవారం లంగర్ హౌస్ రింగ్ రోడ్ వద్ద మైనర్లు నడుపుతున్న వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అంజయ్య మాట్లాడుతూ మైనర్లు వాహనం నడిపి పోలీసులకు పట్టుబడితే, వాహనం నడిపిన మైనర్ కు 25 సంవత్సరాల వయసు వచ్చేవరకు లైసెన్సు రాదు అని అందుకోసం మైనర్లు వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. మైనర్ తండ్రిపై కేసు నమోదు చేస్తామని, అంతే కాకుండా సంవత్సరం పాటు ఓనర్ ఆర్ సి సస్పెండ్ చేస్తామని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపేటప్పుడు డివైడర్లకు ఢీకొని ప్రమాదం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, అందుకోసం కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ సూచించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో సుమారు 60 మైనర్ల పట్టుకున్నట్లు అంతేకాకుండా వారి పై కేసులు నమోదైనట్లు తెలిపారు.

## పూరీ తీరాన సైకత శిల్పం ఏర్పాటు చేయించిన రవీందర్ యాదవ్




శేరిలింగంపల్లి ఏప్రిల్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - పర్యాటకులను ఆకట్టుకుంటున్న సైకత శిల్పం అందులో సభ, 25 ఏళ్ల ప్రస్థానం వివరాలుదగ్గరుండి సైకత చిత్రాన్ని గీయించిన రవీందర్ యాదవ్ఇంటికి ఒక్కరు గులాబీ సైన్యంలా కదలాలి తెలంగాణ సత్తా చాటాలి అని పిలుపు రజతోత్సవ సభ సందర్భంగా ఏర్పాటుభారాస రజతోత్సవ సభను వియవంతం చేయాలని కోరుతూ శేరిలింగంపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ సైకత శిల్పాన్ని ఏర్పాటు చేయించారు. ఒడిశాలోని పూరీ సముద్ర తీరం చెంత ఛలో వరంగల్ సభకు సంబంధించిన వివరాలను సైకత శిల్పంలో పేర్కొన్నారు. సైకత శిల్పంలో తెలంగాణ మ్యాప్ తో పాటుగా అందులో కేసీఆర్ చిత్రాన్ని, 25 ఏళ్ల ప్రస్థానంకు సంబంధించి కేసీఆర్ నాయకత్వంలో చేసిన సర్వీస్, కమిట్ మెంట్, తెలంగాణ ప్రోగ్రెస్ ను తెలుపుతూ అందులో పేర్కొన్నారు. పార్టీ ఏర్పాటు జరిగి 25 ఏళ్ల సందర్భంగా నిర్వహిస్తున్న సభకు పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు తరలి రావాలని చెబుతూ రవీందర్ యాదవ్ ఈ సైకత శిల్పాని పూరీ తీరాన గీయించినట్లుగా ఆయన తెలిపారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద భారాస నిర్వహించే సభ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. చరిత్రలో నిలిచే సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని రవీందర్ యాదవ్ ప్రతి ఒక్కరిని కోరారు. భారాస అధినేత కేసీఆర్ మీద ఉన్న అభిమానంతో తాను పూరీ వెళ్లి సైకత శిల్పాన్ని ఏర్పాటు చేయించానని రవీందర్ యాదవ్ అన్నారు. ఇంటికి ఒకరు గులాబీ సైన్యంలా కదలాలి అని, తెలంగాణ సత్తా చాటాలని సూచించారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ...దక్కేనా??



**- అర్హుల ఎంపికలో గ్రామ కమిటీల నాయకుల మధ్య... సయోధ్య**
**- ఇళ్ల పేరు నమోదు కోసం.. జోరుగా డబ్బులు అడుగుతున్నట్లు ఆరోపణలు.**
**- ఎంపిక ప్రక్రియలో మండల అధికారులు చేతులెత్తేసిన... వైనం**

తుంగతుర్తి ఏప్రిల్ 25 నిజం చెపుతాంతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేయాలని లక్ష్యంతో ప్రవేశపెట్టిన పథకానికి ఆదిలోనే భంగపాటు కలిగే విధంగా గ్రామాల్లో స్థానిక నాయకుల మధ్య సయోధ్య కుదరకపోవడం తో లొల్లి... లొల్లి గా మారింది. ప్రభుత్వ అధికారులు ప్రజాపాలన కార్యక్రమములో పేద ప్రజలంతా దరఖాస్తు చేసుకోగా మొదటి దశలో గ్రామపంచాయతీ గోడలపై పేర్లు పెట్టి దరఖాస్తు చేసుకున్న పేర్లను పొందుపరచడం బాగానే ఉన్నది. అనంతరం ప్రభుత్వం గ్రామ కమిటీలను ఏర్పాటు చేయగా, అసలు ఇబ్బందులు ఇక్కడినుండే మొదలైనట్లు గ్రామంలోని పార్టీ కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు గ్రామాల్లో ఏ సందులో చూసిన నీకు వచ్చిందా పేరు.. నాకు వచ్చిందా.. నా పేరు రాయి.. రాయండి అనే గ్రామ కమిటీ నాయకుల చుట్టూ తిరుగుతున్నారు.. గ్రామాల్లో స్థానిక ప్రభుత్వ అధికారులు ఇచ్చిన లిస్టు కూడా తప్పుల తడాఖా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం మండలాల్లో కట్టిన ఇల్లు నేటి వరకు పంపిణీ చేయకపోవడం దురదృష్టకరమైన విషయం. నేడు గ్రామాల్లో ఆ ఇండ్లు శిథిలావస్థకు చేరుకొని పశువులు పందులకు పెంపకానికి నిలయంగా మారింది. గ్రామాల్లో అర్హులైన అసలే ఇల్లు లేనటువంటి వ్యక్తులకు ఇందిరమ్మ ఇల్లు లభించేనా ...అన్న దీనస్థితికి చేరుకుంది. ఎంపిక ప్రక్రియలో కొందరు నాయకులు మొహమాటం లేకుండా డబ్బులు అడుగుతున్నట్లు పార్టీ కార్యకర్తల గుసగుసలాడుతున్నారు. జరుగుతున్న సంఘటనపై స్థానిక మండల అభివృద్ధి అధికారి, స్థానిక సిబ్బందితో పర్యవేక్షణ చేయించి అర్హులైన పేదవాన్ని గుర్తించి,పేరు నమోదు చేసే విధంగా కృషి చేయాలని పేర్కొంటున్నారు. జరుగుతున్న సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే విచారణ జరిపించాలని, అర్హులైన పేద ప్రజలు కోరుతున్నారు.

# బిఆర్ఎస్‌కు పెరుగుతున్న ఆదరణ...

**- గ్రేటర్ హైదరాబాద్ యూత్ మాజీ అధ్యక్షులు రవి యాదవ్.**

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - రోజు రోజు కు బిఆరెస్ పార్టీ కి ఆదరణ పెరుగుతుందనీ మారబోయిన రవి యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, బిజెపి చేస్తున్న మత విద్వేషాలు రెచ్చ గొట్టే విధానాలు నచ్చక చాలా మంది సీనియర్ నాయకులు, యువకులు బిఆరెస్ పార్టీ లో చేరుతున్నారని గ్రేటర్ హైదరాబాద్ బిఆరెస్ యూత్ వైస్ ప్రెసిడెంట్, శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బిఆరెస్ పార్టీ కి పూర్వవైభవం తీసుకువస్తామని ధీమా వ్యక్త%శీ%



చేశారు. శేరిలింగంపల్లి డివిజన్ కు చెందిన పలువురు నాయకులు ఇతర పార్టీ లను వీడి బిఆరెస్ లో చేరగా వారికీ రవి యాదవ్ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు అనాలోచిత నిర్ణయం తొ ప్రజలు తొందర పడి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేశామని పశ్చాతాప పడుతున్నారని, మళ్ళీ బిఆరెస్ పార్టీ చేసిన అభివృద్ధి నీ చూసి పార్టీ లోకి వస్తున్నారని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బిఆరెస్ పార్టీ కి పూర్వవైభవం తీసుకువస్తామని ధీమా వ్యక్త%శీ% చేశారు. జి. జంగయ్య , ఎం.చైతన్య కుమార్, వి. బాలరాజ్ అర్. నాగభూషణం లు పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కే ఎన్. రాములు, సురేష్, గడ్డం శ్రీనివాస్, ఆర్.జమ్మయ్య, రమేష్ గౌడ్, సైన్ నందన్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, విశ్వా చారి, స్వామి ముదిరాజ్, విష్ణు వర్ధన్ చారి, శంకర్, యువజన నేతలు , మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం...

**చిన్నారులతో క్రికెట్ ఆడి ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే**

షాద్ నగర్ ఏప్రిల్ 25 (నిజం చెపుతాం )క్రీడలలో క్రికెట్ ఆటకు ఉన్న క్రేజ్ గొప్పదని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ 2025 కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా లాంఛనంగా శుక్రవారం ప్రారంభించారు. క్రికెట్ కోచర్స్ రంజిత్, డేవిడ్ (మున్నా), మురళీకృష్ణ, మథిన్, శివ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వేసవి శిక్షణ శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూం ఐదేళ్ల చిన్నారి బాలుడితో స్వయంగా ఎమ్మెల్యే శంకర్ క్రికెట్ ఆడి అతని ముచ్చట తీర్చారు. అతని బౌలింగ్లో బ్యాటింగ్ చేయడంతో పాటు అదే విధంగా ఆ బుల్లి క్రీడాకారుడికి బౌలింగ్ కూడా ఎమ్మెల్యే స్వయంగా చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో కరాచలనం చేసి కార్యక్రమాన్ని రక్తి కట్టించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. చిన్నారులలో దాగివున్న అసమాన ప్రతిభను ఇలాంటి కార్యక్రమాల ద్వారా వెలికి తీసి వారిని భవిష్యత్తులో ముందుకు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ప్రపంచంలో క్రికెట్ ఆటకు ఉన్నంత క్రేజ్ మరే ఆటకు ఉండదని అన్నారు. వేసవి సందర్భంగా చిన్నారులు ఎక్కడో వృధాగా తిరగకుండా ఇలాంటి శిబిరాలు సద్వినియోగం చేసుకుంటే వారిలో ఉన్న ప్రతిభ వెలిగితేసినట్టు అయితుందని తెలిపారు. షాద్ నగర్ క్రికెట్ అకాడమీ చేస్తున్న ఈ గొప్ప ప్రయత్నాన్ని ఎమ్మెల్యే శంకర్ అభినందించారు. క్రికెట్ కోచ్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఈ శిబిరాల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు ఎమ్మెల్యే శంకర్ జ్ఞాపికలు అందజేశారు. అనంతరం క్రికెట్ కోచ్ రంజిత్ ఎమ్మెల్యే శంకర్ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి,వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నేతలు చెంది తిరుపతి రెడ్డి,రఘు నాయక్, ఆగ్గనూర్ బస్వాం అప్ప, కొత్తూరు సుదర్శన్ గౌడ్, చలివెంద్రం పల్లి రాజు, జంగా నర్సింహులు, కొమ్ము కృష్ణ,ఇబ్రహీం, కేకే కృష్ణ, సోలి పూర్ శ్రీశైలం గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధన్ మోహన్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నేత పులి మామిడి రాజేష్ గౌడ్ ,



జాంగారి రవి ,ఖదీర్, ఎలికట్ట మాజీ ఎంపీటీసీ శ్రీశైలం,ఖాబిర్, లింగారెడ్డి గూడ అశోక్, ముబరాక్ ఖాన్, గోపాల్ నాయక్ , నడీకూడ యాదగిరి యాదవ్, రాయ్కల్ శ్రీనివాస్, వెంకట్ నర్సింహ రెడ్డి, టీజీ శ్రీనివాస్,మాణిక్యం, మంగ అశోక్,కుమార్ స్వామి,అన్వర్, నర్సింహులు, సీతారాం, సింగారం దర్శన్, సాజిద్ ,బండిశ్రీనివాస్, దిలీప్ కుమార్,అర్జున్ లక్ష్మ న్, పద్మరం వెంకటేష్ యాదవ్, శ్రీనాథ్,మార్గం రాజేష్ కుమార్, గంగనమోని సత్యయ్య, సాయి, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# లయన్స్ క్లబ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత గుండె వైద్య శిబిరం




నెరేడుచెర్ల ఏప్రిల్ 25 నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్లలో మెగా ఉచిత వైద్య శిబిరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జ్యోతి హాస్పిటల్, మిర్యాలగూడ వారి సౌజన్యంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఎడవల్లి అశోక్ రెడ్డి గారు ప్రారంబించారు. ఈ శిబిరంలో గుండె, గ్యాస్ట్రో, కిడ్నీలో రాళ్లు, మోకాళ్ళ నొప్పులు వంటి ఆరోగ్య సమస్యలపై ప్రముఖ వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామస్వామి, జ్యోతి హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ మువ్వ రామారావు గారు పాల్గొని మాట్లాడుతూ %-%"ప్రస్తుతం గుండెపోటు వల్ల మరణాలు అధికమవుతున్నాయి. అలాంటి పరిస్థితుల్ని ముందుగానే గుర్తించి సరైన వైద్యం అందించగలిగితే గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. ప్రజలు ఈ క్యాంపులను ఉపయోగించుకొని ఆరోగ్య పరిరక్షణలో ముందుండాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి,కోశాధికారి యూసుఫ్, -జోన్ చైర్మన్, చల్లా ప్రభాకర్ రెడ్డి - చార్టర్ ప్రెసిడెంట్, కొణతం సీతారాంరెడ్డి - డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు, హాస్పటల్ యాజమాన్యం %ాఖ% సైదా, లయన్స్ క్లబ్ సభ్యులు గుండా సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, చిలకరాజు శ్రీను, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, మరియు లాయర్ విశ్వనాథం ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి 2025 చట్టం దోహదపడుతుంది

**- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి..**



మాడ్గుల ఏప్రిల్ 25(నిజం చెపుతాం): భూ భారతి 2025 నూతన ఆర్ ఓ ఆర్ చట్టంతో భూ సమస్యల పరిష్కారానికి రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాడ్గుల మండల కేంద్రంలోని వాసవి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ 1970లో తెచ్చిన ఆర్ఓఆర్ చట్టాన్ని బి ఆర్ఎస్ ప్రభుత్వం రద్దుచేసి 2020 సంవత్సరంలో ధరణి పోర్టల్ తేవడంతో రైతులకు అనేక ఇబ్బందులు ఉన్నందువలన ప్రస్తుత కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ గమనించి 2025 న రైతులకు సులభంగా ఉండే భూభారతి చట్టాన్ని తెచ్చినట్టు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి భూ వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం భవిష్యతులో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు,హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్ కార్డు' తీసుకురాబోతుందని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈ చట్టం ద్వారా వేగవంతం కావడంతోపాటు,వారసత్వ భూముల మ్యూటేషన్‌ను గడువులో పూర్తి చేయడం, హక్కుల సంక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత నిబద్ధతతో పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే,మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూములపై పట్టాలను రద్దు చేసే అధికారం ఈ చట్టం ద్వారా కల్పించబడిందని,భూ భారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.గ్రామాలలో మండల వ్యవసాయాధికారుల సహకారంతో రైతు వేదికల వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహణ చేసి,ఈ చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని, భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని,దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ సదస్సులో పాల్గొన్న కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతుల గురించి ఆలోచన చేస్తూ రైతు ప్రయోజనాలను కాపాడుతుందన్నారు.ఏక కాలంలో రుణమాఫీ జరిగిందని,నియోజక వర్గానికి ఇప్పటికే రైతులకి రుణ మాఫీ జరిగిందని తెలిపారు.రానున్న రోజులలో ఇంకా రైతులకు అనేక సౌకర్యాలు కల్పించి రైతును రాజు గా చూడడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు.భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు మన జిల్లా అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు.సమావేశానికి ముందు తాసిల్దార్ వినయ్ సాగర్ భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.చట్టంలో తీసుకొచ్చిన కొత్త చట్టాల గురించి ప్రత్యేకంగా వివరించడం జరిగింది. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 34 మందికి మంజూరైన సీఎం సహాయ నిధి 17 లక్షల రూపాయల చెక్కులతో పాటు ఎస్టీ సబ్ ప్లాన్ కింద కాట్రామ్ తండా,కోర్ర తండా గిరిజనులకు మంజూరైన 44 లక్షల రూపాయల బోరు మోటార్లను 55 మందికి కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి మాజీ ఎంపీపీ సూదిని రామ్ రెడ్డి,తాజా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సూదిని పట్టాభి తిరుమలరెడ్డి,విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి, తాజా మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కోర్ర శంకర్ నాయక్,మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గ్యార నరసింహ,కాంగ్రెస్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి,సూదిని శ్రీనివాస్ రెడ్డి,బొడ్డు శంకర్, ఇట్టే సాయి కుమార్ రెడ్డి, మాడ్గుల తాజా మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు,మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ హుస్సేన్, జడల అంజయ్య,మాజీ ఎంపీపీ అన్నే పాక జంగయ్య, మాజీ ఎంపీటీసీ దేవయ్య గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుసింగిల్ విండో డైరెక్టర్లు,డిప్యూటీ తాసిల్దార్ రాజశేఖర్,ఏఓ అరుణకుమారి, అంగన్వాడి సూపర్వైజర్ జయమ్మ,ఏఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

# బూరుగడ్డ దేవాలయంలోగోమాత పూజ కార్యక్రమం

హుజూర్ నగర్ ఏప్రిల్ 25 నిజం చెపుతాం న్యూస్ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము బూరుగడ్డ లో ప్రతి శుక్రవారం గోపూజ కార్యక్రమం జరుగును,శుక్రవారం సందర్భంగాలి ఉదయం 10 గంటలకు గోపూజ కార్యక్రమం జరిగినది,అనంతరం శ్రీ గోదా వేణుగోపాల భజన భక్త బృందం వారిచే అత్యంత వైభవంగా భజన కార్యక్రమం జరిగినది,గోపూజ కు సహకరించిన భక్తులుఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపురిశెట్టి హరీష్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, మరియు కొత్త ప్రవీణ్ కుమార్ గుప్త. రాంబాబు. మణికంఠ. సంజయ్ కుమార్. ప్రదీప్ వర్మ. అనసూర్యమ్మ. లక్ష్మి. ప్రవలిక. ప్రియాంక. మరియు ఆలయ సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



## రజతోత్సవ సభాస్థలిని పరిశీలించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 25 (నిజం చెపుతాం) భారత రాజకీయ చిత్రపటంలో వరంగల్ సభ చారిత్రాత్మకంగా నిలుస్తుంది. ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి తరలివచ్చే బి.ఆర్.ఎస్ శ్రేణులకు ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయి అని మాజీ మంత్రి అన్నారు. వరంగల్ ఈనెల 27న జరిగే రజతోత్సవ సభ ఏర్పాట్లను ఉమ్మడి జిల్లా బి.ఆర్.ఎస్ శ్రేణులు తరలిరావడానికి రూట్ మ్యాప్ మాజీ ఎం.ఎల్.ఏ పెద్ది.సుదర్శన్ రెడ్డి తో కలసి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధనలో కె.సి.ఆర్ ఎన్నో చారిత్రాత్మక సభలు నిర్వహించారని అంతకు మించి సభను నిర్వహించి బి.ఆర్.ఎస్ తన రికార్డును మరోసారి రుజువు చేసుకోబోతున్నదని అన్నారు. పది లక్షల మందికి తగ్గకుండా ఉండే ఈ సభకు పార్టీ అన్ని ఏర్పాట్లు చేసిందని,రాష్ట్ర సాధకుడు కె.సి.ఆర్ చేయబోయే దిశా నిర్దేశం కోసం తెలంగాణ ప్రజలే కాక యావత్ భారత ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేస్తారని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.నిరంజన్ రెడ్డి వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మండల,పట్టణ అధ్యక్షులు పలుస.రమేష్గౌడ్,వనం.రాములు,మాణిక్యం,రాళ్ళ.కృష్ణయ్య,నాయకులు లక్ష్మారెడ్డి,రఘుపతి రెడ్డి,దిలీప్ రెడ్డి,రఘుపతి రెడ్డి,విజయ్ కుమార్, కర్రేస్వామి,సామ్యా నాయక్,శేషివర్ధన్ రెడ్డి,కుమార్ యాదవ్,ఎల్లారెడ్డి,వడ్డే.రమేష్ తదితరులు ఉన్నారు.



## ఉగ్రవాదాన్ని రూపుమాపాలి....!

- పచ్చని పహల్గాం లోయలో మరణించిన అమరవీరులకు నివాళులు
- కేంద్రం ప్రభుత్వం ఉగ్రవాదుల ఏరివేతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- ఇండస్ వాటర్ ట్రీటీని నిలుపుదల చేసి ప్రేరేపుతులను శిక్షించాలి
- దేశం మొత్తం ముక్తకంఠంతో ఈ దుశ్చర్యను ఖండిస్తోంది
- వనపర్తి పౌర సంబంధాల అధికారి.సీతారాం






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 25 (నిజం చెపుతాం)పచ్చని ప్రకృతి రమనీయతతో పర్యాటకులను ఆకర్షిస్తున్న పహల్గాంలో జరిగిన దాడితో భయానక పరిస్థితులు నెలకొనే లా చేసిన ఉగ్రవాదాన్ని రూపుమాపాలని వనపర్తి ప్రజా సంబంధాల అధికారి సీతారాం తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఉగ్రదాడి కి నిరసనగా, అందులో మరణించిన అమరవీరులకు కొవ్వొత్తుల ప్రదర్శనతో వనపర్తి వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీపీఆర్ఓ సీతారాం మాట్లాడుతూ భారతదేశంలో అన్ని మతాలు, కులాల ప్రజలు ఐక్యమత్యంతో జీవిస్తున్నారని, ఒకరి కష్ట సుఖాల్లో ఒకరు పాలుపంచుకుంటున్నారని తెలిపారు. భారత ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు చేసి కాశ్మీర్ ను అభివృద్ధి చేస్తోందని, కొన్నేళ్లుగా పర్యాటకరంగం ఊపందుకుందని అన్నారు. వివిధ రాష్ట్రాలు, దేశాలకు చెందిన పర్యాటకులు పహల్గాం కు వెళ్తూ స్వేచ్ఛగా ప్రకృతిని ఆస్వాదిస్తున్నారని అన్నారు. కానీ ఇది ఓర్వలేని వారు ఉగ్రవాదులను ప్రేరేపించి.. పచ్చని కాశ్మీర్ లో అలజడి సృష్టించేందుకు దాడి చేయించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు ప్రతీ విషయాన్ని పరిగణలోకి తీసుకొని.. ఎలా కట్టడి చేయాలో ప్రత్యేక ప్రణాళిక రచించాలని కోరారు. ఇండస్ వాటర్ ట్రీటీని వెనువెంటనే నిలుపుదల చేయడంతోపాటు క్రాస్ బార్డర్ టెర్రరిజాన్ని నిర్మూలించేందుకు సాయుధ బలగాలకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలని అన్నారు. భారతదేశం శాంతిని కోరుకుంటుందని అలా అని మన పౌరులపై దాడి చేసి చంపేస్తే ప్రతిఘటన కూడా తీవ్రంగా ఉండాలన్నారు. సీనియర్ జర్నలిస్టు కొండన్న మాట్లాడుతూ భారతదేశంలో ఎప్పుడు ఉగ్రదాడి జరిగినా దాయది పాకిస్థాన్ హస్తం ఉందని తేటతెల్లమైందని అన్నారు. ఉగ్రవాదాన్ని తరాలుగా పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఇప్పటికే ఆ దేశం ఆర్థికంగా చితికిపోయినా.. దేశాభివృద్ధిని వదిలేసి.. కేవలం ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పౌర సంబంధాల శాఖ అధికారి.(డిపీఆర్ఓ)సీతా రాం నాయక్, వర్కింగ్ సీనియర్ జర్నలిస్టులు. నోముల రవీందర్ రెడ్డి, బోలెమోని రమేష్, కొండన్న యాదవ్, జానీ,బొడ్డుపల్లి లక్ష్మణ్,పికిలి రాము,ఖలీల్, జర్నలిస్టులు.గోపాల్,దినేష్,శ్యామ్, శ్రీనాథ్,మల్లి ఖార్జున్, తిరుపతి, బంకల రవి జర్నలిస్ట్, పురుషోత్తం, గోపాల్, అనిల్, గట్టు శేఖర్,బొడ్డుపల్లి రాజు, అరుణ్ రాజ్, మదనాపురం రవి, గోపాల కృష్ణ,రాములు,గంధం రవి,ఫోటో గ్రాఫర్స్. యూసఫ్, ఆంజనేయులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులు పాడి పరిశ్రమ ద్వారా అభివృద్ధి చెందాలి

**-కె. వి. యన్ రెడ్డి.**
**-తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ మెంబర్**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 25 (నిజం చెపుతాం)రైతులు పాడి పరిశ్రమ ద్వారా అధిక లాభాలు కలవాని కె. వి. యన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దమందడి రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసిన పాడి పరిశ్రమ పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మొట్టమొదటి బ్యాంకులో నుంచి వచ్చే సభ్యులు ప్రధానంగా పాడిపంటల తర్వాతే పాడి రైతులు ఎప్పుడు దెబ్బతిన్నారని అన్నారు. పాడి ఉన్న రైతులు ఎప్పుడు ఆదాయం వచ్చే మార్గం ఈ పాడి. ఎందుకంటే పశువుల ద్వారా వచ్చే పాలు వంటి వాటి నుండి ఆదాయం వస్తుంది. వీటి ద్వారా ప్రతి 15 రోజులకు మనకు ఆదాయం వస్తుంది. వీటి ద్వారా పంటలకు గాని వాడి పరిశ్రమలకు పెట్టుబడిగా ఉపయోగించుకోవచ్చు. పశువుల నుంచి వచ్చే ఎరువు పంట పొలాలకు ఉపయోగించడం ద్వారా భూమి సారవంతంగా అవుతుందన్నారు. డైరీ రైతులు ప్రారంభం నుంచే తక్కువ ఖర్చు చేసుకోవాలన్నారు. రైతులు ఎక్కువ డబ్బు ఖర్చు చేసుకోవద్దు. రైతులు డైరీ పరిశ్రమ ప్రారంభించేముందు మొదటగా ఒకటి నుంచి ఆవులు గాని బర్రెలు గానీ తీసుకోవాలి .అంతకంటే ఎక్కువ తీసుకోవడం వల్ల నష్టాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ రెండు పశువుల తర్వాత మూడు నెలల తర్వాత మళ్లీ రెండు తీసుకోవడం వల్ల లాభాలలో పొందే అవకాశం ఉందన్నారు. ఒకేసారి 50 నుంచి 100 వరకు బర్లు తీసుకోవడం వల్ల ఇబ్బందులకు గురికావడం జరుగుతుందన్నారు. కొన్ని రోజుల తర్వాత కొన్ని సమస్యలు రావడంతో ఈ పాడి పరిశ్రమను వదిలిపెట్టి అవకాశం ఉందన్నారు. రైతులు పశువులకు సమాపాంతంలో దాన వాడటం వల్ల పాల దిగుబడి ఎక్కువ అభివృద్ధి చెందుతుందనీ అన్నారు. పాడి పరిశ్రమ నెలకొల్పేందుకు ప్రతి బ్యాంకు వారు రైతులకు సహకరించాలని అన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత సబ్సిడీ ఇవ్వాలనే ఆలోచనలో ఉందని అన్నారు. మన దేశంలో అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అనే ఫండ్ నుంచి ఇప్పటివరకు దాదాపు లక్ష కోట్లు వస్తుందని, కేవలం ఇన్ఫ్రాస్ట్రక్చర్ ద్వారా మన రాష్ట్రంలో 3000 కోట్లు వస్తుందని ఆయన అన్నారు. ఐదు కోట్లు ఇప్పటికే ఎలాంటి షూరిటీ లేకుండా రైతులకు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ద్వారా రైతులకు ఇచ్చామన్నారు. వాటి మీద కూడా బ్యాంకు వారు దృష్టి పెట్టి రైతులకు పెద్ద ఎత్తున మేలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి,టీజీవీబీ మైకాంత్, భూపాల్ రెడ్డి,వనపర్తి ఎల్డీఎం శివ, యూనియన్ బ్యాంక్ చీఫ్ రమేష్,డిసిసిబి కొత్తకోట ప్రదీప్,

## నేరేడుచర్లలో పలు హోటల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహిస్తున్న మున్సిపల్ కమీనర్ అశోక్ రెడ్డి



**- ఏ పరిశుభ్రత పాటించని పంజాబీ దాబాకు జరిమాన విధించిన మున్సిపల్ అదికారులు**
**- పరిశుభ్రత పాటించకపోతే చర్యలు**
**- మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డి**

నేరేడుచర్ల, ఏప్రిల్ 25 నిజం చెపుతాం న్యూస్ :మున్సిలిటీ పరిధిలోని హొటల్స్, రెస్టారెంట్లు, బేకరీలు, టిఫిన్ సెంటర్లలో పరిశుభ్రత పాటించకపోతే వాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ ఎడవల్లి అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు హొటల్స్, బేకరీలను అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత పాటించకపోవడం వల్ల వాటిని తిన్న వినియోగదారులు ఆనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. నిబంధనలకు మేరకు హొటల్స్, బేకరీలు, టిఫిన్ సెంటర్లు నిర్వహించాలని ఆదేశించారు. ఆనంతరం పరిశుభ్రత పాటించని రెడ్ బకెట్, పంజాబీ దాబాకు ఐదు వందల చొప్పున జరిమాన విధించారు. కార్యక్రమంలో మేనేజర్ యాకూబ్ పాషా, శానిటరీ ఇన్స్‌ఫెక్టర్ షరీఫ్, ఇన్విరాన్మెంట్ ఇంజనీర్ ప్రవీణ్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



## ప్రభుత్వం ఉన్నది ప్రజల సంక్షేమం కోసమే





**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 25 (నిజం చెపుతాం)ప్రభుత్వం ఉన్నది ప్రజల సంక్షేమం కోసమే అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని మాచన్ పల్లి గ్రామంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో పలు రకాల భూ సమస్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, ఈ క్రమంలో రానున్న రోజుల్లో అనేక భూ సమస్యలకు భూ భారతి వలన పరిష్కారం లభించనుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను సత్వర పరిష్కారానికి ఒక మంచి అవకాశమని ఆయన తెలిపారు. ఈ క్రమంలో ఏప్రిల్ 17 నుంచి ఈ చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ చట్టం ద్వారా, భూ సంబంధిత వివాదాలను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భూ సమస్యలు తలెత్తకుండా, కుటుంబ తగాదాలు లేకుండా భూ భారతి చట్టం రైతుకు అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గతంలో ఉన్న ధరణి వల్ల అన్నదమ్ముల మధ్యన సైతం పొరపొచ్చాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. ధోరణి వల్ల చిన్న చిన్న పొరపాట్లకు సైతం ఎందరో రైతులు నష్టపోయారని ఆయన అన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే పనిచేస్తుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం తెచ్చిందని, అందులో భాగంగానే గృహ జ్యోతి, రైతు రుణమాఫీ రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందిస్తూ, వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ మండలంలో 900 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి అని, అని పూర్తి కాగానే త్వరలో మరికొందరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆయన చెప్పారు. ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇండ్లు మన నియోజకవర్గానికి వస్తాయని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, అదనపు జిల్లా కలెక్టర్ మోహన్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, సిజే బెనహర్ , తహసీల్దార్ సుందర్ రావు, ఎంపిడిఓ కరుణశ్రీ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ యాదవ్, గోవింద్ యాదవ్, మాల శేఖర్ , హరికృష్ణ, భరత్ కుమార్, వేంకటేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వై ఆంజనేయులు, వై మొగులయ్య, వడ్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో వీధి దీపాలు ఎక్కడ?



తుంగతుర్తి ఏప్రిల్ 25 నిజం చెవ్వుతాంతుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలోని పలు వార్డులో వీధి దీపాలు వెలుగక నెల రోజులు దా టీ నా, గ్రామపంచాయతీ అధికారులకు పలుమార్లు వీధి దీపాలు వేయించండి అని విజ్ఞప్తి చేసిన, నేటికిని విధి దీపాలు లేక చీకటి పడితే ఆయా వార్డులు అంధకారంగా తయారయ్యాయి. ప్రస్తుత సీజన్ సాయంకాలం కాగానే ఒకవైపు ఉరుములు మెరుపులు మరోవైపు చిరు జల్లులు పడుతుండడం వల్ల చల్లదనానికి పాములు తేళ్లు బయటికి వస్తున్నాయి. వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. కొన్ని వీధుల్లో ఉదయం వీధిలైట్లు బందు పెట్టకపోవడంతో మిట్ట మధ్యాహ్నం సాయంత్రం పూర్తిగా వెలుగుతూ దర్శనమిస్తున్నాయి.. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని వీధిలైట్లు రాత్రి సమయాల్లో వెలిగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మట్టపల్లి రజకసత్రంకు నారాయణకు సంబంధంలేదు

హుజూర్ నగర్ ఏప్రిల్ 25 నిజం చెపుతాం న్యూస్ మట్టపల్లి రజకసత్రం కమిటి కి దాసరాజు నారాయణ (కాచవారిగూడెం) అనే వ్యక్తి కి సంబంధం లేదని రజక సత్రం కమిటి అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన రజక సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ... రెండు తెలుగు రాష్ట్రాల రజక కులస్తుల సమక్షంలో మట్టపల్లి రజక సత్రం కమిటిని ఎన్నుకుని ఆ కమిటీ ద్వారా సత్రం అభివృద్ధి ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దాసరాజు నారాయణ మట్టపల్లి రజక సత్రం పేరుతో నకిలీ చందా రశీదు పుస్తకాలు ముద్రించుకొని వివిధ ప్రాంతాలలో మన రజక కులస్తులనే కాకుండా మిగతా వేరే కులాల వారినుండి దాసరాజు నారాయణ చందాలు వసూళ్ళ చేస్తున్న విషయం మా కమిటీ దృష్టికి వచ్చింది. ఇదే విషయంలో మట్టపల్లి రజక సత్రం కమిటి సభ్యులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న దాసరాజు నారాయణ పై మఠంపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడంతో పాటు మన రజక కమిటి సంఘాల కు కూడా తెలియపరచి ఉన్నాము. ఉభయ తెలుగు రాష్ట్రాలు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన రజక కులస్తులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి రజక సత్రం కమిటి సభ్యులు సట్టు నాగేశ్వర రావు, రేపాకుల కోటయ్య దుగ్గి వర్మ, పొనుగోటి కోటయ్య, రంగా, చిలకరాజు లింగయ్య, ఉల్లెందుల రమణయ్య రేపాకుల నారాయణ కొమత్రాజు పిచ్చయ్య, చిత్తలూరి సునీత, వడ్లానపు



శ్రీనివాస్, ఇందిరాల రామకృష్ణ, ఉద్దగిరి శ్రీనివాస్, దుగ్గి ఉషశ్రీ, కొమత్రాజు అంజయ్య, పిల్లుట్ల ఆదినారాయణ, రమేష్ లు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమైన భూమిని తిరిగి ప్రభుత్వ ఆసుపత్రికి అప్పగించాలి

**-జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం 28 న దీక్ష చేయనున్న సామాజిక కార్యకర్త పొడుగు హుస్సేన్**



కోదాడ,ఏప్రిల్ 25 (నిజం చెపుతాం)సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం 28 న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మండుటెండలో నిరసన దీక్ష చేయనున్నట్లు సామాజిక కార్యకర్త పొడుగు హుస్సేన్ తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని కొల్లు వెంకటేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామాజిక కార్యకర్త కుదరవెల్లి బసవయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి స్థలం అన్యాక్రాంతం అయిందని తాను గత ఎన్నో ఏళ్లుగా పూర్తి ఆధారాలతో పోరాటం చేస్తున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏ ఒక్కరూ పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎవరిని ఇబ్బంది పెట్టాలనే ఆలోచన కానీ వ్యక్తిగతంగా ఎవరిపైన ఎలాంటి స్వార్థం లేదని అన్నారు. అన్ని ఆధారాలు ఉండి కూడా పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ ఆసుపత్రి స్థలం కబ్జాకు గురి కావడం దానిని కాపాడాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా ఉండటం క్షమించరాని నేరం అన్నారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయితే అన్యాక్రాంతం అయిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడం కష్టతరం అవుతుందని తన పోరాటం చివరి అంకానికి వచ్చిందని ఇక చేసేదేమీ లేక విసుగు చెంది దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కలగజేసుకొని అన్యాక్రాంతమైన ప్రభుత్వ ఆసుపత్రి భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు తన పోరాటం ఆగదని తెలిపారు.

# నేరాల నిర్మూలన,శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం తనిఖీలు

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్వనపర్తి డీఎస్పి**
**- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవు**
**- కాలనీలలో కొత్త వ్యక్తుల కదలికను పోలీసులకు సమాచారం ఇవ్వాలి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 25 (నిజం చెపుతాం)శుక్రవారం రోజు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు వనపర్తి డిఎస్పీ,వెంకటేశ్వర రావు,వనపర్తి సీఐ,ఎం. క్రిష్ణయ్య గార్ల ఆధ్వర్యంలో సీఐలు - 01 ఎస్సైలు -11 మంది మొత్తం 70 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి వనపర్తి పట్టణ పోలీస్టేషన్ పరిధిలోని పీర్లగుట్ట డబుల్ బెడ్ రూమ్స్ దగ్గర పోలీసులు ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ తనిఖీలు నిర్వహించి సుమారు 100 ఇళ్లను సోదాలు చేశారు.పత్రాలు సరిగా లేని మరియు నెంబర్ ప్లేట్ లేని ద్విచక్రవాహనాలమొత్తం 24 వాహనాలు అదుపులోకి తీసుకొని సీజ్ చేసి వనపర్తి పట్టణ పోలీస్టేషన్ కు తీసుకువెళ్లారు. సంబంధిత వాహనాల యజమానులు తమ వాహనాల పత్రాలను చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని అన్నారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా నిషేధిత గుట్కా ల మరియు గుడుంబా తయారీ, గంజాయిని విక్రహిచడం,పీడీస్ రైస్ అక్రమ రవాణా, కలప అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గుడుంబా,గుట్కా,గంజాయి లాంటి అక్రమ వ్యాపారం, చట్ట వ్యతిరేకమైన కార్యాకలాపాలకు పాల్పడకూడదన్నారు.వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు.చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. వాహనాల సంబందించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో ఇన్సూరెన్స్ వర్తించదు మరియు ఇన్సూరెన్స్ గడువు ముగిషాక ముందే దానిని రెనివల్ చేపించుకోవాలని సూచించారు. మహిళల భద్రతే పోలీసుల లక్ష్యం అన్నారు. మహిళలు, యువతులు, చిన్నపిల్లలతో మర్యాదగా ప్రవర్తించి వారిని గౌరవించాలి. మన కుటుంబ సభ్యులతో ఎంత మర్యాదగా ఉంటామో బయట వారితో కూడా అలాగే మెదలాలని సూచించారు.మహిళ పట్ల, చిన్న పిల్లలపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు.ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చే అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. ప్రజల రక్షణ, ప్రజలకు పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు అనే భరోసా నమ్మకం కలిగించే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్ పోలీసింగ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. కాలనలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. మీ కాలనీ లో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే డయల్ 100 కు గాని సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని మనకు తెలిసినటువంటి నెంబర్ నుంచి వచ్చిన మెసేజ్లను లింకును ఓపెన్ చేయొద్దని, అత్యాశకు పోయి లాటరీ వచ్చిందని, లోన్ వచ్చిందని వచ్చిన, ఏదైనా గిఫ్ట్ లు వచ్చాయని ఫోన్ కాల్స్ వచ్చిన మెసేజ్ లు వచ్చినా వెంటనే వాటికి సమాధానమిస్తూ ఓటిపి లను పిన్ నెంబర్లను చెప్పకూడదు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన ట్లయితే వెంటనే 1930 లేదా డయాల్ 100 కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ, రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వర్ రావు, వనపర్తి సిఐ, ఎం,కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్ వనపర్తి రూరల్ ఎస్సై, జలేందర్ రెడ్డి, అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్, మరియు కానిస్టేబుల్స్, మహిళ కానిస్టేబుళ్లు. హోంగార్డ్స్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు



హుజూర్ నగర్ ఏప్రిల్ 25 నిజం చెపుతాం న్యూస్మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ అన్నారు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా లింగగిరి లో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మలేరియా వ్యాధి ఆడ ఎనాఫిలియస్ దోమ వ్యాధి ఉన్న వ్యక్తిని కుట్టి ఆరోగ్యవంతుణ్ణి కుట్టడం ద్వారా వ్యాపిస్తుందని చలితో కూడిన జ్వరం వచ్చి సరైన చికిత్స అందనట్లయితే నెలల తరబడి బాధిస్తుందని , మరణం కూడా సంభవించవచ్చని అన్నారు. కావున మన ఇంటి చుట్టుపక్కల దోమలను పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్త వహించాలని ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ కుండ చూడాలని ఇంటి కిటికీలకు జాలీలు అమర్చడం వస్త్రధారణలో మార్పులు, దోమల నివారణకు క్రీములను పూసుకోవడం స్ప్రేలు మరియు రసాయనాలతో కూడిన పొగ పెట్టడం ద్వారా దోమలను నివారించవచ్చు అన్నారు .ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ,పీహెచ్ఎన్ నూర్జహాన్ బేగం హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్ అలివేలుమంగ ,వరలక్ష్మి ,ప్రశాంతి నర్సింగ్ ఆఫీసర్లు మరియమ్మ ,శివ, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్ ఫార్మసిస్టు ప్రియాంక, ముబారక్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నో రోజుల కసరత్తు తర్వాత భూభారతి చట్టం అమలు

**- సారంగాపూర్ భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



నిర్మల్ కలెక్టరేట్ ఏప్రిల్ 25 (నిజం చెబుతాం ప్రతినిధి భూభారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యలన్నీ పరిష్కారమౌతాయాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సదస్సులో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ చట్టాల నిపుణులు, అనుభవజ్ఞులైన రెవెన్యూ ఉద్యోగులు, న్యాయ నిపుణులు ఎన్నో రాష్ట్రాల భూ చట్టాలను ఆధ్యయనం చేసి, ఎన్నో రోజులు సుదీర్ఘ కసరత్తు చేసిన తర్వాత ఈ పటిష్టమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ నూతన భూభారతి చట్టం ద్వారా గ్రామస్థాయిలోని రెవెన్యూ రికార్డుల నిర్వహణ పటిష్టంగా మారుతుందని అన్నారు. ఈ చట్టాన్ని అనుసరించి గ్రామ స్థాయిలో గ్రామ పాలన అధికారులను నియమించడం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ధరణి చట్టం అమలుకు ముందు భూముల క్రయ, విక్రయాలకు సాదా బైనామా పద్ధతి ఉండేదని, ధరణి అమలులోకి వచ్చిన తర్వాత సాదా బైనామా నిలిచిపోయిందని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా సాదా బైనామా ప్రక్రియ తిరిగి అమలులోకి రానున్నందున ఎంతోమంది రైతుల భూ సమస్యలు తీరనున్నట్లు తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకాలలో రైతుల భూముల హద్దులకు సంబంధించి వివరాలు మ్యాపుల రూపంలో పొందుపరచబడతాయన్నారు. భూకమతాలకు భూదారుకార్డులు రూపొందించడం ద్వారా భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వైద్యాధికారి రాజేందర్ తదితరులతో కలిసి గోడ ప్రతులను కరపత్రాలను ఆవిష్కరించారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా దోమలు వ్యాపించకుండా ఉండి మలేరియా వ్యాధిని నిర్మూలించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ శ్రీదేవి, మండల ప్రత్యేక అధికారి బాలిక్ అహ్మద్, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావు, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెల్లువల రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు...

**- భారీ సంఖ్య లో దరఖాస్తులు చేసుకున్న యువత**

తలమడుగు ఏప్రిల్ 25( నిజం చెపుతాం ప్రతినిధి ):తెలంగాణలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఈడబ్ల్యూయస్ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు వెల్లువల వచ్చాయి. మార్చి 17 నుంచి మొదలైన ఈ దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 24 తో ముగిసింది. చాలా రోజుల తర్వాత స్వయం ఉపాధి కోసం ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించనుండటంతో భారీ సంఖ్యలో యువత ముందుకు వచ్చారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం రుణాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకానికి మండలం లో భారీ స్పందన వచ్చింది నిరుద్యోగులు ఆన్లైన్లో భారీగా దరఖాస్తు చేసుకున్నారు. పలుమార్లు సర్వర్ సమస్యలు తలెత్తినా ప్రజాపాలన కేంద్రాలు, మీసేవా కేంద్రాల వద్ద క్యూలైన్ కట్టారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన నిరుద్యోగులకు సబ్సిడీపై రుణాలు అందించనుంది. మొదట ఈ నెల 14 వరకు గడువు నిర్ణయించాగా సర్వర్ సమస్యలు, దరఖాస్తుదారులు కుల, ఆదాయ ఇతర ధ్రువీకరణ పత్రాలు పొందడంలో తీవ్ర జాప్యం జరగడం తో దానిని ఈ నెల 24 వరకు పొడగించారు మండలం లో సామజిక అంశాల వారీగా చూసుకుంటే యస్సి 636 ఎస్టీ 440 బీసీ 1084 మైనారిటీ 112 ఈడబ్ల్యూయస్ 40 మొతంగా 2312 దరఖాస్తులు



వచ్చినట్లు అధికారులు తెలిపారు.మండల్ లెవెల్ లో నియమితమైన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అర్హులైన యువతను గుర్తించి వారికీ రుణాలను అందజేయ్యడం జరుగుతుంది అని అధికారులు తెలిపారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి

**- రైతురుణ మాఫీ ఇందిరమ్మ ఇళ్లు కు ఎక్కువగా దరఖాస్తు చేసుకున్న అర్జీదారులు.**



తలమడుగు ఏప్రిల్ 25( నిజం చెపుతాం ): పైలట్ ప్రజావాణి ప్రజ పిర్యాదుల పైన బహిరంగ విచారణ సమావేశాన్ని శుక్రవారం తలమడుగు మండల ప్రత్యేక అధికారి గజానాన్ ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదికలో నిర్వహించారు.అన్ని గ్రామల నుండి తమ సమస్యలను తెలిపేందుకు అర్జీదారులు వచ్చారు. ఎక్కువ గా రైతు రుణమాఫీ ఇందిరమ్మ ఇళ్లు పెన్షన్ సమస్యల మీద ఎక్కువగా అర్జీలు రావడం జరిగింది. వచ్చిన అర్జీలను అప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేశారు. అధికారులు మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులకు సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు సందర్భంగా వివిధ శాఖల్లో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులకు సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందిస్తూ సమస్య ను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేశారు.గతం లో ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను పరిశీలిస్తూ వచ్చిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను క్లియర్ చెయ్యాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమర్వో రాజ్ మోహన్ ఎంపీడీఓ శేకర్ మండల ఏవో ప్రమోద్ రెడ్డి అర్ డబ్ల్యూస్ అధికారి సాయి రాజ్ ఏపీఎం శేకర్ ఆయా పంచాయతీల కార్యదర్శులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసి చిరు ఉద్యోగులపై వేధింపులను సహించం

**- ఆదివాసి సంఘాల డిమాండ్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం పరిధిలోని పలు ప్రభుత్వ పలు శాఖల్లో విధులు నిర్వహిస్తున్నటువంటి ఆదివాసి ఉద్యోగులపై లంబడి,గిరిజననేతరులు పలు రకాల ఆగడాలతో ఉద్యోగం చేయలేని విధంగా వేధింపులకు గురి చేసే విధంగా వ్యవహరిస్తే, ఇటువంటి ఘటనను సహించేది లేదని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా జేఏసీ అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో నిబద్ధతో విధులు నిర్వహిస్తున్న చిరు ఉద్యోగులను వత్తుళ్లకు లోనైయ్యేవిధంగా వ్యవహరించే తీరు సరి కాదన్నారు. ఉద్యోగ బాధ్యతను సక్రమంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆదివాసి చిరు ఉద్యోగులకు ఎటువంటి కష్టం వచ్చినా అన్నివేళ అండగా ఉంటామన్నారు. శృతి మించి వారి ఆగడాలతో ఏ ఒక్కరికి ఎటువంటి ఇబ్బంది కలిగిన తమ ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలకి శ్రీకారం చుడతామని ఒక ప్రకటనలో తెలిపారు.

# వరంగల్ సభ ఏర్పాట్లు పరిశీలించిన భద్రాచలం నియోజకవర్గ నాయకులు...

భద్రాచలం ఏప్రిల్ 25( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఈనెల 27న వరంగల్ లో జరిగే టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభఏర్పాట్లు.భద్రాచలం నియోజకవర్గం వచ్చే కార్యకర్తలకు కావాల్సినటువంటి సదుపాయాలు వారి పార్కింగ్ సౌకర్యాలు పరిశీలించిన భద్రాచలం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ పాల్గొన్న భద్రాచలం పార్టీ నాయకులు కార్యకర్తలు... మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్. కోకన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు.తోటమల్ల బాలయోగి.పాలొగొన్నారు.



# ప్రపంచ మలేరియా దినోత్సవం -2025 కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే

భద్రాచలం ఏప్రిల్ 25 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వాజేడు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి వారు ఏర్పాటు చేసిన ప్రపంచ మలేరియా దినోత్సవం -2025 కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,మలేరియా అంతం మనతోనే సాధ్యంఅనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించినందుకు ఏర్పాటుచేసిన ప్రభుత్వ ఆస్పటల్ డాక్టర్స్ మరియు నర్సులు, అంగన్వాడి ఆయాలు కలిసి పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో మిషన్లు పంపిణీ

**- పలు రాష్ట్రాల్లో సీడీఏ సేవలు అభినందనీయం**

**- కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేందర్ గౌడ్**




కల్లూరు ఏప్రిల్ 25( నిజం న్యూస్)ఇంటికి దీపం ఇల్లాలంటారు.ఏ ఇంట్లో అయితే మహిళలు ఆర్థికంగా వెలుగుతుంటారో ఆ కుటుంబాలు అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుంటాయనే సంగతి జగమెరిగిన సత్యం. ఆ సత్యాన్ని నెరవేర్చాలనే లక్ష్యంతో మహిళల ఆర్థిక అభివృద్ధికి" సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్" సంస్థ పనిచేయడం గర్వించదగ్గ విషయమని శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని చంద్రుపట్ల రోడ్డు నందు సి డి ఏ ద్వారా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేందర్ గౌడ్ అన్నారు. ఆరు నెలల పాటు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధితో మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం హర్షణీయమన్నారు.సి డి ఏ నిర్వాహకులు రెవరెండ్ పి ఎనోష్ కుమార్ ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత కుట్టుమిషన్ ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు నాలుగు బ్యాచ్ లకు శిక్షణ పూర్తిచేసుకొని 5వ బ్యాచ్ కి శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉండడం సంతోషకరమన్నారు. తెలంగాణలోనే కాకుండా ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా, బీహార్ వంటి రాష్ట్రాల్లో సేవలు అందించటం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తు లో సి డి ఏ సేవలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా పనిచేయాలని కోరుతున్నట్లు తెలిపారు.సి డి ఏ సంస్థ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్న పి ఏనోష్ కుమార్ ని అభినందించారు. తదుపరి శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ తో పాటు కుట్టు మిషన్ అందజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సి డి ఎ నిర్వాహకులు రెవరెండ్ పి ఏనోశ్ కుమార్ మాట్లాడుతూ ఒక్కొక్క బ్యాచ్ కి శిక్షణ పూర్తయ్యేసరికి 3 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. బ్యాచ్ కి 20 మంది మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహిళల అభ్యున్నతతో పాటు ప్రజల స్థానిక అవసరాల మేరకు గ్రామాలలో మంచినీటి కోసం చేతి బోర్లు వేయించడం జరిగిందని ఇప్పటికే 40 బోర్లు వేయించామని తెలిపారు.నిరుపేద పిల్లలకు, అనివార్య కారణాలతో గాని, అనారోగ్య పరిస్థితుల వల్ల గాని తండ్రి లేదా తల్లిని కోల్పోయిన పిల్లలకు ఎడ్యుకేషన్ ఫీడింగ్ ఇస్తూ ఉన్నత విద్యకు సి డి ఏ సహకరిస్తుందని తెలిపారు.సామాన్యుల జీవన శైలికి తగ్గట్టుగా పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.చంద్రలీల, కాటేపల్లి రజనీకాంత్, కాటేపల్లి కిరణ్,ఏఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాశి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దేవిడ్ రాజు,తేళ్ళ ఎబినేజర్,సమర్పణ పాల్, టెక్నో నాగిరెడ్డి, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం-2025 అవగాహన సదస్సు

**- కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం**



భద్రాచలం ఏప్రిల్ 25 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వాజేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం - 2025 అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,రైతులకు అవగాహన కొరకు ఏర్పాటుచేసిన యొక్క సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్.తెల్లంవెంకట్రావు,మాట్లాడుతూ భూమి హక్కులు భద్రం,భూ సమస్యలసత్వరపరిష్కారం,రైతుల మేలు కోసం ప్రజాపాలనలో చారిత్రక మార్పుఈ చట్టం డిజిటలైజేషన్ చేసిరూపొందించడం వల్ల రాష్ట్ర ప్రజలు ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు ఉండవు. కావున దీనిని గ్రామీణమారుమూల ప్రాంత ప్రజలకు కూడా భూభారతి చట్టం గురించి అవగాహన కొరకు మండల అధికారులు ప్రజలకు అర్థమయ్యేవిధంగాతెలియజేశారు.ఈ కార్యక్రమంలోమండల అధికారులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో రాజుపేట లో ఉచిత వైద్య శిబిరం

**- ఏరియా అధికార ప్రతినిధి ఎస్ రమేష్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సింగరేణి వైద్య విభాగం మరియు సింగరేణి సేవా సమితి సంయుక్త నిర్వహణలో నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని రాజుపేట మరియు పీకే - 1 సెంటర్ ఏరియా ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని మణుగూరు ఏరియా అధికార ప్రతినిధి ఎస్ రమేష్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు ఒక ప్రకటన విడుదల చేస్తూ సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి భూ నిర్వాసిత ప్రభావిత గ్రామాలలో సింగరేణి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోందని అందులో భాగంగానే రాజుపేట లో కూడా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నామని సింగరేణి ఏరియా హాస్పిటల్ వైద్యులచే వైద్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు వారు తెలిపారు. సీజనల్ వ్యాధులపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు.

# ట్రైబల్స్ హక్కుల కోసం పోరాడుదాం.మరి మాకు కంచ సంపదని మనం కాపాడుకుందాం...

**- కార్పోరేట్,పాలక శక్తుల దాడులను తిప్పికొడదాం.**

**- ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో ప్రదర్శన-సదస్సు-భద్రాచలం.**




భద్రాచలం ఏప్రిల్ 25 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అఖిల భారత ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో అభ్యుదయ గిరిజన సంఘం భవన్ లో జిల్లా స్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సుకు మోకాళ్ళ రమేష్ అధ్యక్షత వహించారు.ఏఐటిఎఫ్ జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం ప్రధాన వక్తగా మాట్లాడాడు. రాజ్యాంగంలో-చట్టాలలో గిరిజనులకు ఉన్న హక్కుల అమలు కోసం మరిన్ని హక్కులు, సౌకర్యాలను సాధించుటకు ట్రైబల్స్ అందరినీ ఐక్యం చేసి వాటి అమలు చేయించుటకు ఏఐటిఎఫ్ కృషి చేస్తుందని తెలిపారు. గిరిజన సమూహాల మధ్య ఉన్న తేడాలు లేదా విభేదాలను మిత్ర వైరుధ్యంగానే భావిస్తున్నాం. హిందుత్వ వాదులు, కార్పొరేట్ కంపెనీ యజమానులతో కుమ్మకు అయ్యి అడవిలోని ఖనిజాలం తొ పాటు ఇతర సంపదలను దోచుకుపోతున్నారు. ఎదురు తిరిగితే “కగార్”పేరుతో ఆడ, మగ తేడా లేకుండా పోచపోతలకు దిగుతున్నారు. ఈ దుర్మార్గాలను నిలవరించాలి అంటే ట్రైబల్స్ అందరూ ఐక్యమై గిరిజన ఉద్యమాలను నిర్మించాలని అందకు ఏఐటిఎఫ్ బాధ్యతే తీసుకుంటుందని సత్యం తెలిపారు.ఏఐటిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సుర్ణపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ 2022 అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. గత ప్రభుత్వాలు చేసిన చట్టాలను రద్దు పరచి-కార్పొరేటర్లకు దోచిపెట్టడమే బిజెపి కర్తవ్యం గా ఎంచుకున్నదని 2022 నియమాలను రద్దు చేయకపోతే బిజెపి తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు.గిరిజన సంక్షేమ పరిషత్ ( జి ఎస్ పీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ముర్ర వీరభద్రం మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని తెగలను ఓట్ల కోసం ఎస్టి జాబితాలో చేర్చారని వారిని ఈ జాబితాల నుండి తొలగించాలని తెలిపారు. ఏఐటిఎఫ్ రాష్ట్ర నాయకులు జి.సక్రు మాట్లాడుతూ గిరిజన తెగల మధ్య ఉన్న మిత్ర వైరుధ్యాలను పరిష్కరించుకుంటూ నే, గిరిజన తెగలకు శత్రువులైన కార్పొరేట్ కంపెనీలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడుదాం అని పిలుపునిచ్చాడుఈ కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయుడు వేట్ల శాంతన్ కుమార్ రెడ్డి, ఏఐటిఎఫ్ రాష్ట్ర నాయకుడు మోకాళ్ళ మురళీకృష్ణ,ఈసం కృష్ణ,ఏఐటిఎఫ్ జిల్లా నాయకులు బుద్రా తదితరులు పాల్గొన్నారు.ప్రదర్శన: గోదావరి బ్రిడ్జ అయ్యప్ప టెంపుల్, బస్టాండు, అంబేద్కర్ సెంటర్ మీదుగా గిరిజన సంఘం భవనం వరకు జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు చింత ఉదయ్ చింత రజిత జిల్లా నాయకులు కుంజ భూద్ర, సున్నం భూలక్ష్మి, పెంటన్న ఈసం కృష్ణ, చంద్రకళ, కొట్టెం రాధ, సురేష్.నాయకత్వం వహించారు.

# సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ గా బండారు శరత్ బాబు..

**27 మందితో నూతన కమిటీ ఎన్నిక.....**



భద్రాచలం ఏప్రిల్ 25 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ గా బండారు శరత్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు రోజులపాటు స్థానిక చందర్రావు భవనంలో గోపాలకృష్ణ నగర్ లో జరిగిన సిఐటియు 11వ మహాసభలో 27 మందితో నూతన పట్టణ కమిటీని ఎన్నుకోగా కన్వీనర్ గా బండారు శరత్ బాబును ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విద్యార్థి యువజన సంఘాలలో సుదీర్ఘకాలం పట్టణ డివిజన్ జిల్లా స్థాయిలలో పనిచేసిన శరత్ బాబు నీ సిఐటియు 11వ మహాసభలో సిఐటి పట్టణ కమిటీ సభ్యులుగా ఎంపీ నర్సారెడ్డి ఎర్రంశెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ కొలగాని రమేష్ అంబోజిరత్నం నకిరేకంటి నాగరాజు అజయ్ కుమార్ సంద్ర భూపేంద్ర అప్పారి రాములను కోర్ కమిటీ సభ్యులుగా ఎన్నుకోగా పట్టణ కన్వీనర్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బండారు శరత్ బాబు మాట్లాడుతూ దేశంలో మోడీ అధికారం చేపట్టిన నాటినుండి ఒక్కొక్కటిగా కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. కార్మికుల హక్కుల చట్టాల స్థానంలో కోడ్ లను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో కేంద్రం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల ఐక్యం చేసి ఉద్యమిస్తామని అన్నారు. సంఘటిత అసంఘటిత కార్మికులను ఐక్యం చేసి పాలకుల విధానాలను ఎండకుడతామని స్పష్టం చేశారు. కార్మిక సంఘాలను ఐక్యం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు ఉద్యమిస్తుందని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ స్కీం వర్కర్లకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేంతవరకు దశల వారి ఉద్యమాలు చేస్తామని అని సందర్భంగా స్పష్టం చేశారు. భద్రాచలంలో ఇసుక ర్యాంపు లేకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు పనులు దొరకక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతుందని వెంటనే భద్రాచలం కేంద్రంగా ఇసుక ర్యాంపు నీ ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభలో జిల్లా అధ్యక్షులు కొలగని బ్రహ్మాచారి నాయకులు గడ్డం స్వామి తో పాటు 150 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

# ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా కొవ్వొత్తులతో భద్రాచలంలో భారీ ర్యాలీ

భద్రాచలంఏప్రిల్ 25 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జమ్మూ-కాశ్మీర్‌లో పహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన కాల్పులను నిరసిస్తూ, ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని కోరుతూ కొలపుడి వరుణ్ పిలుపు మేరకు కుల మతాలకు అతీతంగా భద్రాచలంలో కొవ్వొత్తులతో స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి బ్రిడ్జి సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఉగ్రవాదుల దాడుల్లో మరణించినవారికినివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్ల వెంకట్రావు ,మాజీ శాసనసభ్యుల పొదెం.వీరయ్య, బాల నర్సారెడ్డి, మానే రామకృష్ణ మాట్లాడుతూ ... అమాయక పర్యాటకులపై అత్యంత కర్కశంగా దొంగ చాటున ఉగ్రవాదులు దాడి చేయడం పిరికితనానికి నిదర్శనం అని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని




కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వాలు ఉగ్రవాన్ని కూకటివేళ్లతో నిలిచే విధంగా కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని కోరారు. భారతదేశంలో ఉగ్రవాదులకు భయం కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# నియోజకవర్గ కేంద్రంలో అక్రమ మట్టి తోలకాలు, పట్టించుకోని అధికారులు

అశ్వారావుపేట, ఏఫ్రిల్ -25,(నిజం చెపూతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని పేరాయిగూడెం అల్లి గూడెం పంచాయతీలో ఎడతరపి లేకుండా మట్టి తొలకలు. ఉదయం నాలుగున్నర గంటలకు మొదలుపెట్టి సాయంత్రం 7:30 వరకు మట్టి తోలకాలు చేస్తున్నారు మట్టి తోలకాలలో మైనారిటీ తీరని పిల్లలతో ట్రాక్టర్లను నడుపుతూ ట్రాక్టర్లకు డీజే లు పెట్టి పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ గ్రామం మధ్యలో నుండి వెళుతూ గ్రామ ప్రజలకు చిన్న పిల్లలకు మహిళలకు నిద్ర లేకుండా చేస్తూ ఇబ్బందులు కలిగిస్తున్నారు మట్టి తోలకల అక్రమ. సక్రమ.అంటూ వీటినీ ఆపటానికి మండలంలో అధికారులు ఎవరూ లేరా ఉంటే ఇలా ఇబ్బందులు పడుతుంటే చూస్తూ ఉంటారా అని వాపోతున్నారు





# జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము...





**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**
**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పీరనాకి నవీన్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం :ఏఐసీసీ, టీపీసీసీ, డీసీసీ అధ్యక్షులు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ అధ్యక్షతన అంబేద్కర్ సెంటర్ లో జమ్మూ కాశ్మీర్ లోని అనంత నాగ్ జిల్లా పెహల్గామ్ లో నిన్న జరిగిన ఉగ్ర దాడిని కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగ కండిస్తూ, మృతుల ఆత్మ శాంతించాలి అని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి వారి కుటుంబాలకి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మండల అధ్యక్షులు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ అందమైన పర్యాటక ప్రాంతంలో ఇలాంటి ఘటనలు చాలా దురదృష్టకరం, ఈ ఘటనకు కేంద్ర ప్రభుత్వ%శీ% పూర్తి బాధ్యత వహించాలని గాయపడిన కుటుంబాలకు మెరుగైన చికిత్స అందించి వారి కుటుంబాలకు ధైర్యాన్ని చేకూర్చాలి అదేవిధంగా ఉగ్రదాడి బాధితులను కేంద్ర ప్రభుత్వం ఆదుకొని వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ఉన్నది దాడికి బాధ్యులైన వారిని వెంటనే పట్టుకొని ఉరిశిక్ష అమలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటి సమయంలొ దేశప్రజలు అందరు ఒక్కటై బాధితకుటుంబలకు అండగా నిలబడాలని కోరుతున్నాము .ఈ కార్యక్రమంలో మణుగూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సైదులు, పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, ఐ ఎన్ టి యూ సి నాయకులు సమా శ్రీనివాస్ రెడ్డి, జీవరత్నం,గోరంట్ల కనకయ్య,పాల్వంచ శ్రీను పెనుగొండ సాంబశివరావు అబ్దుల్లా, దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, తుపూడి శ్రీను బానోత్ లక్ష్మణ్, రహీమ్ మహిళా నాయకురాలు శ్యామల,దేవి,మంగ,దినేష్ ,నాగేశ్వరరావు, శ్రీను, కృష్ణ మండల నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్ర విజయవంతం కావాలి...




**- ఎమ్మెల్యే డా.చిట్టెం. పర్ణికా రెడ్డి.**
**- హజ్ యాత్ర (మక్కా )కు వెళ్తున్న వారికి వ్యాక్సినేషన్ టీకా.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 ( నిజం చెపుతాం)నారాయణపేట జిల్లా నుండి 33 మంది యత్రికులు పవిత్రమైన హజ్ ( మక్కా) కు వెళ్తున్న వారి హజ్ యాత్ర విజయవంతం కావాలని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి ఆకాంక్షించారు. గురువారం జిల్లా కేంద్రంలోని శీల గార్డెన్ ఫంక్షన్ హాల్ లో హజ్ యాత్రకు వెళ్తున్న వారికి ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ తరఫున ఏర్పాటుచేసిన వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం. పర్ణిక రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి చెందడంతో పాటు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ పవిత్ర మక్కాలో ప్రత్యేక ప్రార్ధనలు చేయాలని హజ్ యాత్రికులను కోరారు. తెలంగాణ నుండి వెళ్తున్న హజ్ యాత్రికులకు మక్కాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే హజ్ యత్రికులకు శాలువా పూల మాలతో సన్మానించడం తో పాటు, ప్రభుత్వం తరపున వ్యాక్సిన్ టీకా ను వేసి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, తకి బాబా దర్గా పీఠాధిపతి గయాసుద్దీన్, జిల్లా హజ్ కమిటీ చైర్మన్ అమీరుద్దీన్, సభ్యులు ఏజాజ్, అబ్దుల్ రహమాన్, రహమాన్ చాంద్, యూసఫ్ తాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ గౌడ్,వెంకటయ్య డి.ఎం.హెచ్.వో జయ చంద్ర మోహన్, డిప్యూటీ డి. ఎం. హెచ్. వో శైలజ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వారిపై ఫిర్యాదు చేస్తే... దాడి చేస్తారా





**- దాడికి పాల్పడ్డ వారిపై.. చర్యలు తీసుకోవాలి...**

చర్ల ఏప్రిల్ 25 (నిజం న్యూస్ ) మండలంలోని 117 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అయిందని దానిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బి.ఎస్పి పార్టీ ఆధ్వర్యంలో చర్ల లో పర్యటించిన జిల్లా కలెక్టర్ వి జితేష్ పాటిల్ కు వినతి పత్రం అందజేస్తే మాపై దాడికి పాల్పడతారా అంటూ బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ చరణ్ అన్నారు. బీఎస్పీ మండల అధ్యక్షుడు కొండా కౌశిక్ కలెక్టర్ ఫిర్యాదు చేయడంతో గురువారం ఆర్ ఐ సత్యనారాయణ అక్కడికి వెళ్లి కబ్జా స్థలాన్ని పరిశీలించారు పరిశీలిస్తున్న సమయంలో తెలంగాణ ఎక్స్ప్రెస్ విలేఖరి ఫోటోలు తీస్తున్నాడు. ఫోటోలు తీస్తున్న విలేకరిపై కబ్జాదారులు దాడికి పాల్పడ్డారు. ఫిర్యాదు చేసిన కొండ కౌశిక్ ఫోటోలు తీస్తున్న విలేకరిపై దాడికి దాడికి పాల్పడడం అమానిసం అన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేయడమే కాకుండా వారిపై దాడికి పాల్పడడం పై మండిపడ్డారు దాడి జరిపిన ప్రభుత్వ భూ కబ్జా ధారులపై పోలీసు కేసు నమోదు చేసి అరెస్టు చెయ్యాలి కోరారుప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమే కొండా కౌశిక్ పై తెలంగాణా ఎక్స్ ప్రెస్ పత్రికా విలేకరి పై దాడికి పాల్పడ్డారన్నారు ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా కట్టడాలు నిర్మించిన వారిపై రెవెన్యూ అధికారులు తక్షణమే కేసు నమోదు చేయాలి డిమాండ్ చేశారునిర్మించిన ఇళ్లను తక్షణమే కూల్చి వేయాలి ఆ ప్రభుత్వ భూమిని రెవెన్యూ వారు స్వాధీన పరుచుకోవాలి కోరారు. తక్షణమే భూ కబ్జా దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు బహుజన్ సమాజ్ పార్టీ రాజ్యాంగాన్ని ప్రజాసామ్య చట్టాన్ని గౌరవిస్తుందని ప్రభుత్వ భూమి ప్రభుత్వం చేతుల్లోనే ఉండాలని ప్రజా అవసరాలకు వినియోగించేందుకు భూమి ని ప్రభుత్వం దగ్గర ఉండాలనే చట్ట పరమైన అంశాన్ని గౌరవించే పార్టీ నాయకుడిగా తన బాధ్యతను పోశించిన తమ నాయకున్ని చట్టపరంగా ఎదుర్కోలేక ఇలాంటి తప్పుడు పద్దతులు అవలంబిస్తున్నారని అన్నారు రెవిన్యూ శాఖ లో ఉద్యోగం చేస్తూ ప్రభుత్వ భూమి ని ఆక్రమించి నిర్మాణాలు చేస్తూ ఉంటే రెవిన్యూ శాఖ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈరోజు కొండా కౌశిక్ పై విలేకరి చెన్నం పవన్ కుమార్ పై ఈ దాడి జరిగిందనీ ఈ దాడి జరిపినపాముల సాంబశివరావు కుప్పాల శివ చింతల నాగేశ్వరావు మరికొందరు గుర్తుతెలియని వ్యక్తులపై పోలీసు వారు దర్యాప్తు చేసి కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా కట్టడాలు నిర్మించిన వారిపై రెవెన్యూ వారు తక్షణమే కేసు నమోదు చేయాలనీ ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన ఇళ్లను తక్షణమే కూల్చి వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ భద్రాచలం నియోజకవ్గ ఉపాధ్యక్షులు గుండెల మధు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్ నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ ,వెంకటాపురం మండల బీఎస్పీ అద్యక్షులు సొల్లేటి గణేష్ చారి, వెంకటాపురం బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లె సతీష్ చర్ల మండలం బీఎస్పీ ఉపాధ్యక్షులు చెన్నం మోహన్ ప్రధాన కార్యదర్శి ఎకుల వేంకటేశ్వర్లు మండల కోశాధికారి పంభి కుమారి పార్టీ నాయకులు సూరమ్మ, లక్ష్మీ, కృష్ణవేణి , ధన లక్ష్మి, సుశీల ముసలయ్య పున్నారావు తదితరులు పాల్గొన్నారు

# పాస్టర్ బాలయ్య ఇంటిపై ఆశా వర్కర్ ఆమె కుమారుడు దాడి

సంగా రెడ్డి నారాయణఖేడ్.ఏప్రిల్ 25 (నిజం చెపుతాం)నారాయణ ఖేడ్పాస్టర్ బాలయ్య ఇంటిపై ఆశా వర్కర్ దాడి చేసిన సంఘటన నారాయణఖేడ్ మండలం లోని పంచగమ గ్రామానికి చెందిన ఆశా వర్కర్ కరుణ, అనే మహిళ పాస్టర్ బాలయ్య ఇంటిపై ఉద్దేశపూర్వకంగా దాడి చేశారు. దీనికి సంబంధించి ఆశా వర్కర్ కరుణ ఇంటిదగ్గర మొలసినటువంటి తుమ్మచెట్టు ఈదురు గాలులకు చెట్టు పడిపోగా, కరుణ, పాస్టర్ బాలయ్యకు, మీరే నా చెట్టుని నరికేశారు అని దౌర్జన్యంగా, కరుణ, ఆమె కుమారుడు, నాయిని శ్రీకాంత్, పాస్టర్ బాలయ్య, భార్య మరియమ్మ, వంట చేస్తుండగా, గొడ్డలితో, ఇంటిపై దాడి చేయగా ఇంట్లో ఎవరూ లేనందున, మరియమ్మ భయభ్రాంతులకు గురై నారాయణఖేడ్ వైపు పరుగులు తీసింది, బాలయ్య ఇంటి ముందర ఉన్న కొబ్బరి చెట్టును నరికి, ఇంటి గోడలను తల్లి



కొడుకులు,ధ్వంసం చేశారు.గ్రామంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఈసీఐఎల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ 2025 ముఖ్యఅతిథిగా డైరీ ఆవిష్కరణ చేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 25 (నిజం చెపుతాం) మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ రాజీవ్ పార్క్ లో ఈసీఐఎల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ 2025 వారు నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని డైరీ ఆవిష్కరణ చేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సమావేశంలో అమరులైన కె ప్రమీల గోవర్ధన్కు జమ్మూకాశ్మీర్ దారుణకాండలో అమరులైన హిందువులకు సంతాపం ప్రకటించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీల సంక్షేమ సంఘం నాయకులు ప్రతాపరెడ్డి మల్లేష్ గౌడ్, పి.వీరభద్రరావు, రామ శర్మ చైర్మన్ షేక్ లాల్, వైస్ చైర్మన్ నర్సింగరావు, కోఆర్డినేటర్ చిట్టిబాబు, కన్వీనర్ బేతి పాండు, కోశాధికారి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



# వార్డ్ కమిటీలే పార్టీకి, ప్రభుత్వ ప్రతిష్టకు పట్టు కొమ్మలు. మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్ రెడ్డి.

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 ( నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న పథకాలు, పగ్గడ్బందీగా ప్రతి సామాన్యునికి అందేలా కృషి చేయాలంటే కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలో పేతం చేసేందుకు వార్డు కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, నగర అధ్యక్షుడు ఎండి. సలీం వార్డ్ నెంబర్ -2 లో గురువారం ఏర్పాటు చేసిన కార్యకర్త ల సమావేశంలో తెలిపారు. ఇట్టి సమావేశాన్ని ఉద్దేశించి బండి వేణుగోపాల్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల కార్యక్రమాలను ప్రజల దగ్గరకుతీసుకిళ్ళేందుకు పార్టీ శ్రేణులను సంఘటితం చేసేందుకు , టీం వర్కుగా పని చేసేందుకుఈ వార్డు కమిటీలు ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. మనిషి ప్రాణం ఉందో! లేదో! తెలుసుకునేందుకు, చేతిని పట్టి నాడీ వ్యవస్థను పరీక్షించి నిర్ణయించినట్టే అలానే వార్డ్ కమిటీలు కూడా ప్రజల్లోకి ప్రతి పథకం విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఉపకరిస్తుందని తెలిపారు. ఈ వార్డ్ కమిటీలను నియమిస్తూనే తెలంగాణ కాంగ్రెస్ కమిటీ



పిలుపుమేరకు జరుగుతున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ స్వతంత్రం కోసం పోరాడిన మహనీయులను, రాజ్యాంగాన్ని, ఒక నిర్దిష్ట ప్రణాళిక బద్ధంగా అవమాన పరుస్తున్న బిజెపి పార్టీని ఎండ కడుతూ, ప్రజలను చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందులో భాగంగానే వార్డ్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని, తదుపరి కార్యకర్తలు మూకుమ్మడిగా ర్యాలీగా బయలుదేరి, మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలను, భారత రాజ్యాంగ పుస్తకాన్ని చేత పట్టి , నినాదాలు చేస్తూ గడపగడపకు కరపత్రాన్ని పంచుతూ, అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు.

# పిఠాపురం నియోజకవర్గంలో 100 కోట్ల పైబడి పెట్టుబడులు








కాకినాడ జిల్లా పిఠాపురం నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 25:గడచిన 9 నెలల కాలంలో పిఠాపురం నియోజక వర్గంలో దాదాపు 100 కోట్ల పైబడి నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజక వర్గంలోని ఉప్పాడ, పిఠాపురంలలో పర్యటించి పలు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆయన తొలుత యు.కొత్తపల్లి గ్రామంలో మండల ప్రజలు శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు 2 కోట్ల నిధులతో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఇందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కోటీ 60 లక్షలు నిధులు సమకూర్చగా, మరో 40 లక్షలు సిఎస్ఆర్ నిధులు వినియోగించడం జరుగుతుందన్నారు. ఉప్పాడ గ్రామం సర్వే నెం 23/1 లోని ఎకరం విస్తీర్ణంలో ఈ కళ్యాణ మండపం 9,072.43 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో 630 మంది కూర్చునేందుకు సరిపడే హాలు, 180 మంది కూర్చుని భోజనం చేసేందుకు వీలైన డైనింగ్ హాలు, వధూవరుల గదులు, టాయిలెట్లు, పార్కింగ్ ఏరియా, కాంపౌండ్ వాల్ వంటి సకల సౌకర్యాలతో నిర్మిస్తున్నారు. తదుపరి గొల్లప్రోలులోని 150 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ సీతారామ స్వామి ఈ దేవాలయ ప్రాంగణంలో ప్రాకార మండపాన్ని కోటీ 32 లక్షలు దేవదాయ శాఖ సిజిఎఫ్ గ్రాంటు, 44 లక్షలు ప్రజా విరాళాలతో నిర్మించేందుకు పనులు ప్రారంభిస్తూ ఆయన శిలాఫకాలన్ని ఆవిష్కరించారు. అలాగే గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని 225 సంవత్సరాల పురాతన శ్రీ సీతారామ స్వామి దేవాలయ ప్రాంగణంలో 48 లక్షలు దేవాదాయ శాఖ సిజిఎఫ్ నిధులు, 5 లక్షలు దేవాలయ నిధులతో కాలక్షేప మండపం, రథశాల నిర్మాణ పనులను ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఆనంతరం పిఠాపురంలోని అంబేత్కర్ కమ్యూనిటీ హాలులో పిఠాపురం నియోజక వర్గంలో నిర్వహిస్తున్న 24 శిక్షణా కేంద్రాల ద్వారా టైలరింగ్ లో శిక్షణ పొందిన బిసి,కాపు, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన 3,456 మంది మహిళలకు 8 కోట్ల 64 లక్షల రూపాయల విలువైన కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అలాగే అకాల వర్షాల నుండి రైతులు ఉత్పత్తులను కాపాడుకునేందుకు జిల్లా కలెక్టర్ 26 లక్షల నిధులతో కొనుగోలు చేసిన 2వేల టార్పాలిన్లను, వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీతో అందిస్తున్న 14 రోటోవేటర్లు, 39 పవర్ టిల్లర్లు, 50 స్ప్రేయర్లను రైతులకు పంపణీ చేశారు. తదుపరి పిఠాపురం ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో 34 కోట్ల నిధులతో ఆసుపత్రి నూతనంగా అదనపు భవనాల నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అలాగే పల్లెపండుగ కార్యక్రమం ద్వారా ఉపాధి హామీ పథకం సమన్వయంతో 17 కోట్ల 67 లక్షల నిధలతో పిఠాపురం మండలంలోను, 8 కోట్ల 28 లక్షల నిధులతో యు.కొత్తపల్లి మండలంలోను, 3 కోట్ల 78 లక్షల నిధులతో గొల్లప్రోలు మండలంలోను నిర్వహించిన సిమ్మెంటు రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పిఠాపురం నియోజక వర్గంలో చేపట్టిన అభివృద్ది పనులు, చేపట్టనున్న కార్యక్రమాల ప్రణాళికలను వివరించారు.

ఈ కార్యక్రమాల్లో ఆయనతో పాటు ఇన్చార్జి కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనిపాస్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశీ, పి.హరిప్రసాద్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి ట్రస్ట్ బోర్డు మెంబరు జ్యోతుల నెహ్రూ కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎన్ వర్మ, పెండెందొరబు, ఎపిఎంఎస్ఐడిసి చైర్మన్ సిహెచ్.శ్రీనివాసరావు, ఎస్పి జి.బిందుమాధవ్, ఎఎస్పిలు ఎజివి భాస్కరరావు, మనీష్ పాటిల్ దేవరాజా ఎండోమెంట్స్ డిసి కె.రమేష్, పాడా పిడి ఎ.చైత్రవర్షిణి, డ్వామాపిడి పి.వెంకటలక్ష్మి, వ్యవసాయశాఖ జేడి ఎన్.విజయకుమార్, బిసికార్పొరేషన్ ఈడి ఎ.శ్రీనివాసరావు, డియంహెచ్ఓ జె.నరశింహనాయక్, పార్టీ ప్రముఖులు మర్రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బారాస పార్టీ రజతోత్సవ బహిరంగ సభకు నాచారం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ఏప్రిల్ 25 ( నిజం చెపుతాం)ఈ సందర్భంగా నాచారం డివిజన్లోని వివిధ కాలనీలలో సుమారు 32 జెండాలను ఆవిష్కరించేందుకుగాను జెండా దిమ్మెలకు డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ రంగులు వేయించడం జరిగింది. ఆదివారం రోజు ఉదయమే ప్రతి కాలనీలో ఉన్న ఆ కాలనీ యొక్క ముఖ్య నాయకుడు జెండా ఆవిష్కరించి బహిరంగ సభకు తరలి వెళ్ళనున్నట్టు నాచారం డివిజన్ కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బారసా రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ మేకల ముత్యంరెడ్డి విఠల్ యాదవ్ దాసరి కర్ణ కెప్టెన్ కృష్ణ లడ్డు నరసింహ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 25(నిజం చెవుతాం)మనూర్ మండల పరిధిలోని దుధగోండ గ్రామ పంచాయతీ పరిధిలోని గట్ లిగంపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా 5 లక్షల రూపాయలు వారికి విడతల వారిగా ఇచ్చి వారి సొంతింటి కలను నెరవేర్చలానే ఉద్దేశం తో ప్రభుత్వం ఆలోచించి ఆ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు బ్రహ్మానందరెడ్డి,రాజు మాజీ సర్పంచ్, ధనరాజ్ పాటిల్,సంజీవ రెడ్డి దుధగోండ గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభకు భారీగా తరలిరండి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 25 ( నిజం చెపుతాం )వరంగల్ ఎల్కతుర్తి లో 27వ తారీకు జరగబోయే బి ఆర్ ఎస్ పార్టీ రజితోత్సవ సభ ఏర్పాట్లలో భాగంగా పిస్తా హౌస్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నూతన జెండా దిమ్మెను ఏర్పాటు చేస్తూ దిమ్మెకు బిఆర్ఎస్ పార్టీ గులాబీ రంగును వేస్తున్న టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అనంతరం టిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది , కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి , కొకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, అశోక్ చారి, శ్రీశైలం, శ్యామ్ బాలు, జిల్లాల ప్రవీణ్, రవి వర్మ, రవీందర్, మొదలగువారు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ చిల్కానగర్లో కొవ్వొత్తుల ర్యాలీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 25 ( నిజం చెపుతాం )భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు పి రామరాజు ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్ లోని పహల్గావ్ వద్ద హిందూ పర్యటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద దాడిని ఖండిస్తూ ఉప్పల్ చిల్కానగర్ లోని బ్యాంక్ కాలనీ చౌరస్తా నుండి దుర్గామాత గుడి వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఉగ్రవాద దాడిలో అమరులైనటువంటి భారతీయులకు శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు పర్వేష్సింగ్ దేవసాని బాలచందర్ పలుకులు యాదగిరి పుప్పాల వెంకటేశ్వర్లు, అజయ్ గుప్తా చంద్రయ్య, విద్యాసాగర్ విజయ్ కుమార్ గుప్తా పురుషోత్తం రెడ్డి ఆకుల ఆంజనేయులు అశోక్ రెడ్డి బిక్షపతి శ్రీనివాస్ చారి మల్లారెడ్డి వెంకట రెడ్డి సదాశివ రెడ్డి సురేంద్ర గుప్త9 %స్త్ర% శ్రీకాంత్ ఆదినారాయణ గరామ్ రెడ్డి , ఆది, స్టాలిన్, దీపక్ కాలనీవాసులు పాల్గొనడం జరిగింది,

# మహనీయుల బాటలో నడుద్దాం రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

**- ఈనెల 29న సంగారెడ్డి లో పూలే అంబేధ్కర్ జన జాతరను జయప్రదం చేయాలి**

**- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 25(నిజం చెపుతాం) ఈనెల 29న సంగారెడ్డి పట్టణంలో జరిగే పూలే,అంబేధ్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కోరుతూ మనూరు మండలం హుక్రాన గ్రామంలో శుక్రవారము సమావేశం నిర్వహించారు అనంతరం కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు మహాత్మ జ్యోతిబాపూలే తన జీవితాంతం కుల వివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడినారని విద్య కోసం ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల వివక్ష,అంటరాని వ్యతిరేకంగా పోరాడినారని ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడని అన్నారుఈ నెల 29న సంగారెడ్డి పట్టణంలో పూలే, అంబేద్కర్ జన జాతర సందర్బంగా ఆట,పాట, సాంస్కృతిక కార్యక్రమాలు,నాయకుల ఉపన్యాసాలు ఉంటాయని ముఖ్య అతిథులుగా అంబేద్కర్ వాది జేబీ రాజు, బహుజన వాగ్గేయకారులు ఏపూరి సోమన్న కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు లు హాజరవుతున్నారని జిల్లాలో సామాజిక ఉద్యమ నాయకులు ప్రసంగిస్తారని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్ గ్రామ మాజీ సర్పంచ్ నర్సింలు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నర్సింలు నాయకులు బాలరాజు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం రాజు సంతోష్ జిల్లా సహాయ కార్యదర్శి దాసు మహేష్ సామాజిక ఉద్యమ నాయకులు కాన్సిరాం చందు అనిల్ పవన్ రఘు ప్రవీణ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ ప్రాథమిక వైద్యశాలలో ప్రపంచ మలేరియా దినోత్సవం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 25 ( నిజం చెపుతాం)ప్రపంచం మలేరియా దినోత్సవం సందర్భంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మేడ్చల్ మల్కాజగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వరల్డ్ మలేరియా డే...2025 కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .ఉమా గౌరీ ముఖ్య అతిధిగా వచ్చి జండా ఊపి ర్యాలీ ని ప్రారంభిచారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.ఉమా గౌరీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మలేరియా ఎలా వస్తుందో అవగాహన కలిగి ఉండాలని దోమలు వ్యాపించ కుండా చర్యలు తీసుకోవాలని అందుకు ప్రతి ఒక్క ఆశ కార్యకర్తలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్ వి డి సి పి డిస్ట్రిక్ట్ ప్రోగ్రాము ఆఫీసర్ డాక్టర్ .వై.శ్రీదేవి మాట్లాడుతూ దోమలు పెరగకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అందుకోసం ప్రతి రోజూ నిలవ ఉన్న నీటిని శుభ్రం చేసుకోవాలని కూలర్ లలో,నీటి తొట్టిలో, కొబ్బరి చిప్ప లలో, ఇతర వాటిల్లో నీరు నిలువ ఉండ కుండా చూడాలని వీటిపై అవగాహన కల్పించ వలసిన గురుతర భాద్యత ఆశ లపై ఆరోగ్య సిబ్బంది పై ఉందని అన్నారు. అందరూ కలిసి కట్టుగా అంకిత భావంతో పనిచేస్తే 2030 వరకు మలేరియా వ్యాధి ని పూర్తిగా నిర్మూలించ వచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజగిరి డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్.శోభా రాణి ,కీసర డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ సత్యవతి , డిస్ట్రిక్ట్ ప్రోగ్రాము ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకళ డాక్టర్ గీత డాక్టర్ మల్లేశ్వరి డాక్టర్ కౌశిక్ ఏవో డాక్టర్.వినోద్ , యూపీహెచ్ సి ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ .సౌషీల్య రాణి సి హెచ్ ఓ మహేష్ గౌడ్,పి హెచ్ ఎన్ .కరుణ దేవి ,హెల్త్ సూపెర్వైసోర్ బోగా ప్రకాష్ ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న ఆశ వర్కర్లు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# భూభారతితో రైతులకు అనేక లాభాలు- రైతుకు ఆత్మీయ చట్టం



భూభారతితో రైతులకు అనేక లాభాలు- రైతు,మిర్యాలగూడ ఏప్రిల్ 25:రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ప్రతిష్టాత్మక భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి ఎమ్మార్వో పుష్పలత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వేములపల్లి మండల పరిధిలోని సల్కునూర్ ఎక్స్ రోడ్ వద్ద ఎల్లమ్మ ఫంక్షన్ నందు ఏర్పాటుచేసిన సదస్సుకు ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రాత్రికి రాత్రే ఏకపక్షంగా ధరణి పోర్టల్ తీసుకొచ్చిందని దీనివల్ల ఎంతో మంది రైతులు వారి సమస్యలను పరిష్కరించుకోలేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు.వేములపల్లి మండలంలో రైతులకు భూములు అత్యధిక ఉన్నాయని భూమికి రైతుకు అవినాభావ సంబంధం ఉందన్నారు. అలాంటి భూములకు సంబంధించిన సమస్యలను తీర్చడంలో గత ప్రభుత్వం రైతులకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. ధరణి పోర్టల్ కొద్దిమందికి మాత్రమే దృష్టిలో పెట్టుకొని చేసిందని, తమ ప్రభుత్వం వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా భూభారతి వంటి విప్లహాత్మక చట్టాన్ని తెచ్చిందన్నారు. భూభారతి వల్ల 80 శాతం సమస్యలు తాసిల్దార్ ఆర్డీవో స్థాయిలో పరిష్కరించేలాగా అధికారుల వికేంద్రీకరణ చేయడం జరిగిందని తెలిపారు. భూముల విషయంలో రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని ఎక్కడైనా భూముల విషయంలో అన్యాయం జరిగినట్లయితే తమ దృష్టికి లేదా సమీప అధికారుల వద్దకు రావాలని కోరారు. రాబోయే రోజులలో భారత చట్టంలో మరిన్ని వెసులుబాట్లు కల్పించి రైతులకు మరింత సులభతరం చేస్తామని తెలిపారు. ముఖ్యంగా రైతులు ఎలాంటి ఆపోహాలు ఉండకూడదని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పథకాల అమలు చేసిందని అన్నారు. ఈ చట్టం అమలులో భాగంగా ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారిని నియమించనున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ అధికారులు ప్రజలకు రైతులకు అందుబాటులో ఉంటూ అందరికీ పారదర్శకంగా ఉండేలాగా ఈ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వ తీసుకువచ్చిందని రైతులందరూ చట్టం పట్ల అవగాహన కల్పించుకొని చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కు ఆత్మీయ చట్టంజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధరణిలో పరిష్కారం కానీ ఎన్నో సమస్యలు భూభారతి ద్వారా మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అధికారులు భూభారతి లో రైతులకు సహకరించాలని గతంలో ధరణిలో మాదిరిగా భూభారతి చట్టంలో అధికారులు అవకతవకలకు పాల్పడితే డిస్మిస్